ISLAMIC PROPAGATION
OFFICE IN RABWAH

P.O. BOX 29465 ARRIYADH 11457
TEL: 014454900 - FAX: 014970126

المكتب التعاوني للدعوة
وتوعية الجاليات بالربوة
ص.ب ٢٩٤٦٥ الريـــــاض ١١٤٥٧
هاتـف ٠١٤٤٥٤٩٠٠ – فاكـس ٠١٤٩٧٠١٢٦

# (التوحيد – ٢)

# అత్తౌహీద్ - 2

# At-Touheed - 2

**Translated by**
**Syed Yousuf Pasha**

**Verified by**
**Divya Quran Educational Foundation, Hyderabad.** **www.teluguquran.com**
Any Corrections, Comments or Suggestions, kindly send to **www.islamhouse.com** **or teluguwebmaster@gmail.com**

**Name : ____________________________ Contact No______________ Roll No: _______ Course:___**

# పాఠ్యక్రమం

| వారం | విషయం | సమయం |
|---|---|---|
| 1 | ఇస్లామీయ విశ్వాస మౌలికాంశాలు: | 45 నిమిషాలు |
| 2 | అల్లాహ్ పై విశ్వాసం - 1 | 45 నిమిషాలు |
| 3 | అల్లాహ్ పై విశ్వాసం - 2 | 45 నిమిషాలు |
| 4 | దైవదూతలపై విశ్వాసం - 1 | 45 నిమిషాలు |
| 5 | దైవదూతలపై విశ్వాసం - 2 | 45 నిమిషాలు |
| 6 | జిన్నాతులు | 45 నిమిషాలు |
| 7 | దివ్యగ్రంథాల పై విశ్వాసం | 45 నిమిషాలు |
| 8 | **మాధ్యమిక పరీక్షలు** | 45 నిమిషాలు |
| 9 | దైవప్రవక్తల పై విశ్వాసం - 1 | 45 నిమిషాలు |
| 10 | దైవప్రవక్తల పై విశ్వాసం - 2 | 45 నిమిషాలు |
| 11 | ప్రళయదినంపై విశ్వాసం | 45 నిమిషాలు |
| 12 | పునరుజ్జీవనం గురించి అవిశ్వాసుల తిరస్కార వైఖరి యొక్క ఖండన(ఆధారాలతో): | 45 నిమిషాలు |
| 13 | సమాధి పరీక్షలు, సమాధిలోని శిక్షలు మరియు సౌఖ్యాలు | 45 నిమిషాలు |
| 14 | విధి (ఖదర్) పై విశ్వాసం - 1 | 45 నిమిషాలు |
| 15 | విధి (ఖదర్) పై విశ్వాసం - 2 | 45 నిమిషాలు |

ఇస్లాం ధర్మం నేర్చుకోవటానికి చేసిన 4 నెలల ఈ ప్రయత్నంలో, నేను ఎంతవరకు సఫలీకృతమయ్యాను ...................... ?

| తేదీ | పరీక్ష / హోంవర్క్ - మొత్తం మార్కులు | పొందిన మార్కులు |
|---|---|---|
| | | |
| | | |
| | | |
| | | |
| | | |

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
అనంత కరుణామయుడూ, అపారకృపాశీలుడూ అయిన అల్లాహ్ పేరుతో

## ఇస్లామీయ విశ్వాస మౌలికాంశాలు:

క్రితం స్థాయిలో వివరించినట్లుగా "ఇస్లాం" అనేది – ఒక ధార్మిక సిద్ధాంతం మాత్రమే కాకుండా ఒక పరిపూర్ణ "షరియత్"(ఇస్లామీయ చట్టం), జీవన విధానం కూడా. దీనికి సంబంధించి క్రితంలో(ఇస్లాం యొక్క) మౌలికాంశాలుగా పరిగణింపబడే కొన్ని నిబంధనలను, మూలస్థంభాల వంటి విషయాలను గురించి తెలిపి యున్నాం.

ఇంకా ఇస్లామీయ విశ్వాసానికి సంబంధించి 6 మూలస్థంభాలున్నాయి. వీటిని "ఇస్లామీయ విశ్వాసపు మూలస్థంభాలు" అంటారు. అవి:

1. "అల్లాహ్" పై విశ్వాసము
2. "అల్లాహ్" యొక్క దూతల పై విశ్వాసము
3. "అల్లాహ్" చే అవతరింప జేయబడిన గ్రంథాల పై విశ్వాసము
4. "అల్లాహ్" యొక్క ప్రవక్తల పై విశ్వాసము
5. అంతిమ దినం పై విశ్వాసము
6. అల్-ఖద్ర్ (పూర్వనిర్దిష్టం లేక విధి) యొక్క మంచి మరియు చెడు పై విశ్వాసము.

ఈ ఆరు విషయాల నిదర్శనాలు "అల్లాహుతఆలా" అవతరింపజేసిన పుస్తకం (ఖుర్ఆన్) మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సున్నత్ లలో ఉన్నాయి. ఖుర్ఆన్ లో "అల్లాహ్" ఇలా సెలవిస్తున్నాడు:

﴿لَيْسَ البِرَّ أَنْ تُوَلُّوا وُجُوهَكُمْ قِبَلَ المَشْرِقِ وَالمَغْرِبِ وَلَكِنَّ البِرَّ مَنْ آمَنَ بِاللهِ وَاليَوْمِ الآخِرِ وَالمَلَائِكَةِ وَالكِتَابِ وَالنَّبِيِّينَ﴾ [البقرة:١٧٧]

"మీ ముఖాలు తూర్పు లేక పడమర వైపుకు తిప్పుకోవడమే పుణ్యకార్యం కాదు. "అల్లాహ్" ను అంతిమదినాన్ని, దైవదూతలను, ("అల్లాహ్" పంపిన అంతిమ) గ్రంథాన్ని, ఆయన ప్రవక్తలను (హృదయపూర్వకంగా) విశ్వసించడమే పుణ్యకార్యం." (అల్-బఖర 177)

"అల్-ఖద్ర్" పై విశ్వాసానికి సంబంధించి ఖుర్ఆన్ లో మరో వాక్యంలో ఇలా సెలవిస్తున్నాడు:

﴿إِنَّا كُلَّ شَيْءٍ خَلَقْنَاهُ بِقَدَرٍ (٤٩) وَمَا أَمْرُنَا إِلَّا وَاحِدَةٌ كَلَمْحٍ بِالبَصَرِ﴾ (٥٠) القمر

"మేము ప్రతి వస్తువును ఒక నిర్ణీత పద్ధతి ప్రకారం ఒక నిర్దిష్టక్రమంలో సృష్టించాము. మేము (ఏదైనా చేయదలచుకుంటే), ఒకే ఒక ఆజ్ఞ జారీచేస్తాము. దాంతో ఆ పని తృటిలో జరిగిపోతుంది." (సూరా ఖమర్ 49-50)

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి ప్రవచనంలో ఉమర్ బిన్ ఖత్తాబ్ ఉల్లేఖన ప్రకారం: "ఒక రోజు మేమంతా "అల్లాహ్" యొక్క ప్రవక్త వద్ద కూర్చుని ఉన్నాము. ఇంతలో ఒక వ్యక్తి మా వద్దకు వచ్చాడు. అతను స్వచ్ఛమైన తెల్లని వస్త్రాలు ధరించి ఉన్నాడు. అతని తలవెంట్రుకలు

అత్యంత నలుపు రంగు లో ఉన్నాయి. అతని పై దూరప్రయాణపు ఆనవాళ్ళు కూడా ఏమీ లేవు. మరియు మాలో ఎవరమూ కూడా అతనిని ఎరుగము. చివరికి అతను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మోకాళ్ళతో తన మోకాళ్ళు కలుపుతూ ఎదురుగా కూర్చుని, తన రెండు చేతులను ఆయన రెండు తొడలపై వేసి ఇలా అన్నాడు: "ఓ ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వసల్లం) నాకు ఇస్లాం గురించి తెలుపుము". దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "ఇస్లాం అంటే నీవు అల్లాహ్ తప్ప వేరెవ్వరూ (ఏ విధమైన) ఆరాధనకు అర్హులు కారు అని సాక్ష్యమివ్వు, మరియు ముహమ్మద్ అల్లాహ్ యొక్క సందేశహరుడు అని సాక్ష్యమివ్వు, నమాజ్ ను స్థాపించు ("సలాహ్"), జకాత్ ను చెల్లించు, రమజాన్ మాసపు ఉపవాసాలను పాటించు, మరియు నీవు (శారీరకంగా, ఆర్థికంగా) స్థోమత కలిగి ఉంటే ("అల్లాహ్" గృహానికి) హజ్ యాత్ర చేయి" అని జవాబిచ్చారు. అతను "అవును. నీవు సత్యం పలికావు" అన్నాడు. అతని ధోరణి మాకు ఆశ్చర్యాన్ని కలిగించింది "ఇతను ప్రశ్న కూడా అడుగుతున్నాడు – జవాబును కూడా ధృవీకరిస్తున్నాడు" అని. అతను "ఈమాన్" (విశ్వాసము) గురించి తెలుపుము" అన్నాడు. దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "ఈమాన్" అంటే, నీవు "అల్లాహ్" పై, ఆయన దూతల పై, ఆయన గ్రంధముల పై, ఆయన యొక్క ప్రవక్తల పై, అంతిమదినము (పునరుత్థాన దినము) పై, మరియు నీవు విధివ్రాత యొక్క మంచి, చెడుల పై విశ్వసించు." అని బదులు పలికారు. అతను (మళ్లీ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జవాబును) "అవును నీవు నిజం పలికావు" అని అన్నాడు. "ఇహ్సాన్" గురించి తెలుపమని అన్నాడు. దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "ఇహ్సాన్" అంటే ""అల్లాహ్" ను నీవు చూస్తున్నట్లుగా ఆరాధించు, ఎందుకనగా "అల్లాహ్" ను నీవు చూడలేక పోయినా, "అల్లాహ్" నిన్ను చూస్తున్నాడు". అన్నారు. ఆ వ్యక్తి "తీర్పుదినాన్ని గురించి తెలుపుము" అని అడిగాడు. దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "ఈ విషయాన్ని గురించి ప్రశ్నించబడిన వారికి, ప్రశ్నించిన వారికంటే ఎక్కువగా ఏమీ తెలియదు" అని జవాబిచ్చారు. దానికి అతను "తీర్పుదినానికి ముందు వ్యక్తమయ్యే సూచనల గురించి తెలియజేయండి" అని అన్నాడు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "దాసి తన యజమానురాలిని కంటుంది, వొట్టి కాళ్ళతో (కాళ్ళకు చెప్పులు కూడా లేని),శరీరాన్ని కప్పుకోవడానికి సరియైన బట్టలుకూడా లేని, తిండికి గతి లేని మేకల కాపర్లు భవనాలను నిర్మించడంలో ఒకరినొకరు మించి పోవడం నీవు చూస్తావు. " అని అన్నారు. (ఈ జవాబు విని) అపుడు ఆ వ్యక్తి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కూర్చుని ఉన్నారు. ఆ తరువాత నన్ను ఇలా అడిగారు "ఓ ఉమర్! ప్రశ్నించిన ఆ వ్యక్తి ఎవరో తెలుసా?" దానికి నేను ""అల్లాహ్" మరియు "అల్లాహ్" యొక్క ప్రవక్త(సల్లల్లాహు అలైహి వసల్లం)కు మాత్రమే బాగా తెలుసు" అన్నాను. ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) "నిశ్చయంగా అతను జిబ్రీల్ అలైహిస్సలాం. మీకు మీ ధర్మాన్ని (ఇస్లాం) బోధించడానికి మీ వద్దకు వచ్చారు." (సహీహ్ ముస్లిం హదీథ్ గ్రంథం).

ఇస్లామీయ విశ్వాసపు ఈ ఆరు మౌలికాంశాలపై ప్రవక్తలందరూ ఏకీభవించారు, మరియు దైవిక చట్టాలు ఏకీభవించాయి. ఈ మౌలికాంశాలపైనే దైవ గ్రంథాలు అవతరించబడినవి. వీటి పై తమ నమ్మకం ఉంచనంత వరకు ఏ ఒక్కరి విశ్వాసము సంపూర్ణం కాజాలదు. మరియు వీటిలో ఏ ఒక్క దానినైనా సరే తిరస్కరించిన వారు విశ్వాసపు పరిధి నుండి అవిశ్వాసపు పరిధిలోనికి వెళ్ళిపోతారు.

# 1. "అల్లాహ్" పై విశ్వాసము

"అల్లాహ్" పై విశ్వాసము" అనగా "అల్లాహ్" యే సమస్త సృష్టి యొక్క ప్రభువు అని, ఆయనే స్వామియని, మరియు సృష్టికర్త ఆయనే అని విశ్వసించడం మరియు ధృఢమైన నమ్మకం ఉంచడం. దానితోపాటు, కేవలం ఆయన ("అల్లాహ్") ఒక్కడు మాత్రమే అన్ని రకాల పూజలకు, ప్రార్ధనలకు, ఆరాధనలకు అర్హుడు అని, మరియు అన్నిరకాల పవిత్రమైన సంపూర్ణ గుణవిశేషణాలు కలవాడు ఎటువంటి అసంపూర్ణత, కొరత, వెలితి లేనివాడు కేవలం "అల్లాహ్" యే నని విశ్వసించడంతో పాటు, ఈ విశ్వాసానికి కట్టుబడి ఉండడం, మరియు దాని ప్రకారం అమలు చేయడం అని అర్థం.

**<u>"అల్లాహ్" పై విశ్వాసము" లో 4 విషయాలున్నాయి, అవి:</u>**

**<u>మొదటి విషయం "అల్లాహ్" యొక్క అస్థిత్వాన్ని విశ్వసించుట</u>**: అల్లాహ్ యొక్క అస్థిత్వాన్ని ఈ క్రింది విషయాలు నిరూపిస్తాయి - **1. మానవనైజం (మానవప్రకృతి), 2. బుద్ధి (జ్ఞానము, మేధస్సు), 3. దైవశాసనాలు మరియు 4. అనుభవము.**

1) **<u>అల్లాహ్ యొక్క అస్థిత్వము మానవనైజం ద్వారా నిరూపణ:</u>** పుట్టే ప్రతి ప్రాణి సహజంగా తన సృష్టికర్తపై విశ్వాసంతో జన్మిస్తుంది. ముందునుండే ఎలాంటి ఆలోచన లేకుండా, మరియు జ్ఞానాన్ని ఆర్జించకుండానే, ఏ ప్రాణి అయినా దాని మనసు మార్చనంత వరకు (తప్పుత్రోవ పట్టించనంత వరకు) సహజసిద్ధ ప్రకృతి నైజం నుండి వైదొలగదు.

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ప్రవచనం ప్రకారం "పుట్టే ప్రతి శిశువు కేవలం సహజసిద్ధ స్వభావము (సృష్టికర్త అయిన అల్లాహ్ పై విశ్వాసము) తో జన్మించును. అతని తల్లిదండ్రులు అతణ్ణి యూదుగానో, క్రైస్తవునిగానో లేక మజూసీ (అగ్ని పూజ చేసేవారు) గానో మారుస్తారు." (సహీహ్ బుఖారీ ఉల్లేఖనం).

2) **<u>అల్లాహ్ యొక్క అస్థిత్వం బుద్ధి (జ్ఞానం, మేధస్సు) ద్వారా నిరూపణ:</u>** గతించిన సృష్టిరాసులను మరియు ఇప్పటినుండి ప్రళయదినం వరకు జన్మించే సృష్టిరాశులను ఉనికిలోకి తీసుకువచ్చే సృష్టికర్త తప్పనిసరిగా ఉండాలి. ఎందుకనగా ఏది కూడా తనంతట తానుగా ఉనికిలోనికి ముమ్మాటికి రాజాలదు. ఇవన్నీ సృష్టికర్త లేకుండా సృష్టించబడలేదు; అంతే కాకుండా వాటిని అవే సృష్టించుకోలేదు. బుద్ధి ద్వారా నిరూపణకై అల్లాహ్ యొక్క ఈ వాక్యం ఋజువు:

أَمْ خُلِقُوا مِنْ غَيْرِ شَيْءٍ أَمْ هُمُ الخَالِقُونَ (35)

"వీరు సృష్టికర్త లేకుండానే తమంతట తాము తయారై ఉనికిలోనికి వచ్చారా? లేక తమకు తామే సృష్టికర్తలా?" (సూరా తూర్ 35)

3) **<u>అల్లాహ్ యొక్క అస్థిత్వము దైవ చట్టాలు, దైవ శాసనాల ద్వారా నిరూపణ:</u>** ఆకాశ గ్రంథాలన్నీ అల్లాహ్ అస్థిత్వాన్ని గురించే సాక్ష్యమిస్తున్నాయి. ఇంకా ఆ గ్రంథాలు

తీసుకువచ్చిన న్యాయబద్ధమైన చట్టాలు, ఆజ్ఞలు సృష్టిరాశుల కొరకు లాభదాయకమైనవిగా ఉండటమనే విషయం సర్వజ్ఞాని, మహా వివేకవంతుడైన ప్రభువు నుండి ఆయన సృష్టితాల ప్రయోజనం కొరకు వచ్చాయనే విషయాన్ని ధృవీకరిస్తున్నాయి. ఇంకా ఆ గ్రంథంలో పేర్కొన బడిన విశ్వం లోని విశేషాలు ఏవైతే ఉన్నాయో, అవి నిజమౌతున్నాయనే విషయం సమర్థవంతుడైన ప్రభువు తరఫున తెలుప బడ్డాయని, ఆ సంఘటనలను ఆయనే ఉనికిలోకి తెస్తున్నాడనే విషయాన్ని ఋజువు చేస్తున్నాయి.

4) **<u>అల్లాహ్ యొక్క అస్థిత్వము అనుభవం ద్వారా నిరూపణ:</u>** 'దుఆ' (వేడుకోలు) చేసేవారి దుఆలు అంగీకరింప బడటం, కష్టాల్లో ఉన్నవారి కష్టాలు కడతేరటం మనం వింటూ మరియు చూస్తూ ఉంటాము. ఈ విషయాలు అల్లాహు తఆలా ఉన్నాడనే విషయాన్ని పటిష్ఠంగా ధృవపరుస్తున్నాయి. మరియు ఈ విషయం ఖుర్'ఆన్ మరియు సున్నత్ ల ద్వారా నిరూపితమౌతుంది. అల్లాహుతఆలా ఈ వాక్యంలో తెలిపిన విధంగా:

﴿وَنُوحًا إِذْ نَادَى مِنْ قَبْلُ فَاسْتَجَبْنَا لَهُ فَنَجَّيْنَاهُ وَأَهْلَهُ .......﴾. [الأنبياء 76 ]

"నూహ్ వృత్తాంతాన్ని కూడా గుర్తు చేసుకో–వారందరికీ పూర్వం అతను మమ్మల్ని వేడుకున్నాడు. మేము అతని మొరనాలకించాము (అతని ప్రార్థనను స్వీకరించాము)" (అల్-అంబియా-76

మరియు (హదీసు) సున్నత్ ప్రకారం ఒక పల్లెవాసి జుమారోజున మస్జిద్ లోకి ప్రవేశించి వర్షం కోసం అల్లాహ్ ను ప్రార్థించవలసినదిగా కోరిన సంఘటన (ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వర్షంకోసం అల్లాహ్ ను ప్రార్థించడం, వెంటనే ధారాపాతంగా వర్షం కురవడం) అల్లాహ్ యొక్క అస్థిత్వాన్ని నిస్సందేహంగా నిరూపిస్తున్నది.

**రెండవది:** ప్రవక్తల యొక్క నిదర్శనాలను అద్భుతకార్యాలు (Miracles) అంటారు. వేటినైతే ప్రజలు చూసారో, లేక వేటి గురించి వింటూ ఉంటారో – ఇవన్నీ కూడా ప్రవక్తలను పంపినవాడు ఒకడున్నాడనే విషయానికి పటిష్ఠమైన సాక్ష్యాలు. ఆ పంపినవాడే అల్లాహుతఆలా. ఎందుకనగా ఈ అద్భుత కార్యాలు మానవమాత్రుల శక్తిసామర్థ్యాలకు మించినవి. వాటిని అల్లాహుతఆలా తన ప్రవక్తల సహాయార్థం మరియు మద్దతు కొరకు వారి ద్వారా ప్రటింపజేస్తాడు. వాటిలో కొన్ని ఉదాహరణలు:

- మూసా అలైహిస్సలాం తన చేతికర్రతో సముద్రంపై కొట్టినపుడు ("అల్లాహ్" యొక్క ఆజ్ఞతో) సముద్రం చీలిపోవడం.
- ఈసా అలైహిస్సలాం ("అల్లాహ్" యొక్క ఆజ్ఞతో) చనిపోయిన వారిని బ్రతికించడం
- ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చంద్రుని వైపు వేలెత్తిచూపినపుడు, చంద్రుడు రెండుగా చీలిపోవడం మొదలైనవి.

**<u>రెండవ విషయం అల్లహ్ యొక్క రుబూబియత్ పై విశ్వాసము</u>**: ప్రభుసత్తాకాన్ని (కేవలం "అల్లాహ్" మాత్రమే ప్రభువు అని) విశ్వసించుట (తౌహీద్ అర్-రుబూబియత్)
అల్లాహ్ యొక్క ప్రభుసత్తాకాన్ని విశ్వసించుట అంటే, కేవలం "అల్లాహ్" మాత్రమే సకల సృష్టికీ ప్రభువు అని, ఆయన కేవలం ఒకే ఒక్కడని, ఆయనకు సాటిగానీ, సహాయకులుగానీ

ఎవరూ లేరనీ విశ్వసిచుట. దీనినే "తౌహీద్ అర్-రుబూబియత్" అంటారు. సకల సృష్టి అంతా ఎవరిదో, సకల సృష్టి అంతతినీ శాసించగల అధికారం ఎవరికైతే ఉందో ఆయనను "అర్-రబ్" (ప్రభువు) అంటారు. దివ్యఖుర'ఆన్ లో "అల్లాహ్" ఇలా అంటున్నాడు:

﴿....... أَلَا لَهُ الْخَلْقُ وَالْأَمْرُ ......﴾. [الأعراف54]

"గుర్తుంచుకోండి – సృష్టి ఆయనదే, ఆజ్ఞ (అధికారం) కూడా ఆయనదే" (సూరా అల్-ఆరాఫ్ 54)

## మూడవ విషయం అల్లాహ్ యొక్క ఉలూహియత్ పై విశ్వాసము:

తౌహీద్ అల్-ఉలూహియత్ అంటే - కేవలం "అల్లాహ్" మాత్రమే అన్ని రకాల ఆరాధనలకు, పూజలకు, ప్రార్థనలకు అర్హుడు అని విశ్వసించుట. ఈ ఆరాధనలు, పూజలు, ప్రార్థనలలో ఆయనకు ఎవరూ భాగస్వాములు లేరని, ఆయనకు సాటి ఎవరూ లేరని విశ్వసించుట. అ'ల్-ఇలాహ' అనగా మనయొక్క ఆరాధనలకు, పూజలకు,అచంచలమైన ప్రేమకు, భయభక్తులకు అర్హుడని, అత్యంత గౌరవపాత్రుడని ఘనత చెందిన వాడని విశ్వసించుట. దివ్యఖుర'ఆన్ లో "అల్లాహ్" ఇలా అంటున్నాడు:

﴿وَإِلَٰهُكُمْ إِلَٰهٌ وَاحِدٌ لَا إِلَٰهَ إِلَّا هُوَ الرَّحْمَٰنُ الرَّحِيمُ (163)﴾. [البقرة].

"మీ అందరి దేవుడు ఒకే దేవుడు ("అల్లాహ్"). ఆయన తప్ప మరో దేవుడు లేడు. ఆయన అత్యంత కరుణామయుడు, అపార కృపాశీలుడు".(సూరా అల్-బఖరా 163)

## నాలుగవ విషయం అల్లహ్ యొక్క (అస్మా) శుభనామములు, (వస్సిఫాత్) గుణవిశేషాల పై విశ్వాసం:

**గుణవిశేషాల పై విశ్వాసం:** అనగా తన గుణ విశేషాలను అల్లాహ్ తన గరంథమంలో లేదా ఆయన ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) యొక్క సున్నత్ లో (హదీసులలో) నిరూపించబడిన విధంగా – 1) తహ్'రీఫ్, 2) త'తీల్, 3) తకయ్యీఫ్, మరియు 4) తంసీల్ చేయకుండా వాటిని వాతియొక్క అసలు అర్థాలతోనే ఉన్నదున్నట్లుగా విశ్వసింథుట.

1. **తహ్ రీఫ్**: "అల్లాహ్" యొక్క పేర్లు, గుణవిశేషాల అర్థాలలో మార్పు చేయడం, అవి సూచించే అర్థాలు కాక వేరే అర్థాలను ఆపాదించడం.

2. **త'తీల్**: "అల్లాహ్" యొక్క పేర్లు, గుణవిశేషాలను అర్థరహితంగా భావించడం.

3. **తకయ్యీఫ్:** "అల్లాహ్" యొక్క పేర్లు, గుణవిశేషాల స్వభావాన్ని మరియు ఆకారాన్ని (కైఫియత్ ను) వివరించి చెప్పడం

4. **తంసీల్**: "అల్లాహ్" యొక్క పేర్లు, గుణవిశేషాల అర్థాలను సృష్టితో పోల్చడం.

దివ్యఖుర'ఆన్ లో "అల్లాహ్" ఇలా అంటున్నాడు:

﴿وَلِلَّهِ الْأَسْمَاءُ الْحُسْنَىٰ فَادْعُوهُ بِهَا ....... (180)﴾. [الأعراف]

"మరియు మంచి పేర్లన్నీ "అల్లాహ్" కోసం మాత్రమే (ఉన్నవి), ఆయన్ని మంచి పేర్లతోనే వేడుకోండి" (సూరా అల్-ఆరాఫ్ 180)

దివ్యఖుర్'ఆన్ లో మరోచోట "అల్లాహ్" ఇలా అంటున్నాడు:

﴿لَيْسَ كَمِثْلِهِ شَيْءٌ وَهُوَ السَّمِيعُ البَصِيرُ﴾ [الشُّورى:11]

"యావత్తు విశ్వవ్యవస్థలో ఆయన్ని పోలిన వస్తువు (జీవి) లేనే లేదు. ఆయన సమస్తం వింటున్నాడు, చూస్తున్నాడు " (సూరా షూరా 11)

## "అల్లాహ్" పై విశ్వాసం వల్ల గమనార్హమైన ప్రయోజనాలు కలుగుతాయి:

**మొదటిది:** అల్లాహ్ ఒక్కడే నిజమైన దేవుడు అని విశ్వసించడం వల్ల, మరెవరికీ భయపడాల్సిన అవసరంగానీ, ఇతరులను అర్థించాల్సిన అవసరం గానీ, వేరే ఎవరిపైనో ఆశలు పెట్టుకోవాల్సిన అవసరం గానీ ఉండదు.

**రెండవది:** "అల్లాహ్" యొక్క పేర్లు మరియు అత్యున్నతమైన ఆయన గుణవిశేషాలను మనస్ఫూర్తిగా విశ్వసించడం వల్ల, "అల్లాహ్" పై అచంచలమైన ప్రేమ, గౌరవం మరియు భక్తి కలుగుతాయి.

**మూడవది:** "అల్లాహ్" పై సంపూర్ణమైన విశ్వాసం వల్ల, ఆయన చేయమని ఆజ్ఞాపించిన పనులను చేస్తూ, చేయకూడదని వారించిన పనులనుండి దూరంగా ఉంటూ, ఆయన యొక్క ఆరాధనను సంపూర్ణంగా నెరవేర్చగలము.

**నాలుగవది:** "అల్లాహ్" యొక్క ఏకత్వాన్ని లో విశ్వసించి, దానికి అనుగుణంగా "అల్లాహ్" ఆజ్ఞాపించిన విధంగానే జీవితంలో అమలు చేయడం వలన, ఈ ప్రాపంచిక జీవితంలోనూ, మరణం తర్వాత రానున్న జీవితంలోనూ సాఫల్యం పొందవచ్చు.

## 2. అల్లాహ్ యొక్క దూతల (దైవ దూతల) పై విశ్వాసం

దైవదూతలు కేవలం "అల్లాహ్" కొరకు మాత్రమే ఉన్నారని, "అల్లాహ్" వారిని ప్రకాశవంతమైన కాంతి (నూర్) తో సృష్టించినాడని, దైవదూతలు "అల్లాహ్" తమకు అప్పగించిన విధులను పూర్తి నిబద్ధతతో, "అల్లాహ్" యొక్క ఆజ్ఞలను తు.చ. తప్పకుండా ఆమలు చేస్తారని, తన ఆజ్ఞలను తు.చ. తప్పకుండా అమలుచేసే పరమ విధేయతను, అంతటి శక్తిని "అల్లాహ్" వారికి ప్రసాదించాడని, విశ్వసించడం.

దైవదూతలు అగోచర ప్రపంచానికి (కంటికి కనిపించని ప్రపంచానికి) చెందినవారు. కేవలం "అల్లాహ్" యొక్కఆరాధనకొరకు, ఆయనను సేవించుట కొరకు మాత్రమే సృష్టించబడినవారు. వీరిలో ఏలిక, ప్రభువు లేదా ఎవరిచేతనైనా పూజలందుకోదగిన ఏ ప్రత్యేకత గానీ, దైవత్వంగానీ లేదు. అల్లాహ్ వారిని ప్రకాశవంతమైన కాంతితో సృష్టించాడు. తన ఆజ్ఞలకు బద్ధులయ్యే పూర్తి నిబద్ధతను, పరమ విధేయతను, తన ఆజ్ఞలను తు.చ. తప్పకుండా శిరసావహించి అమలు చేసేందుకు అవసరమైన పూర్తి శక్తిని అల్లహ్ వారికి ప్రసాదించాడు. దివ్య ఖుర్ఆన్ లో "అల్లాహ్" ఈ విధంగా ప్రకటిస్తున్నాడు:

﴿ وَلَهُ مَنْ فِي السَّمَاوَاتِ وَالأَرْضِ وَمَنْ عِنْدَهُ لَا يَسْتَكْبِرُونَ عَنْ عِبَادَتِهِ وَلَا يَسْتَحْسِرُونَ (19) يُسَبِّحُونَ اللَّيْلَ وَالنَّهَارَ لَا يَفْتُرُونَ (20) ﴾. [الأنبياء].

"భూమ్యాకాశాల్లో ఉన్న సమస్త సృష్టిరాసులు "అల్లాహ్" యొక్క సొత్తే. ఆయన దగ్గర ఉన్నవారు (అంటే దైవదూతలు) తామేదో గొప్పవారన్న అహంభావంతో ఆయన్ని ఆరాధించడానికి నిరాకరించరు. ఆయన్ని ఆరాధిస్తూ అలసిపోరుకూడా. వారు క్షణంపాటు కూడా ఊపిరి పీల్చుకోకుండా రేయింబవళ్ళు ఆయన్ని స్తుతిస్తూనే ఉంటారు. విశ్రమించరు." (సూరా అల్-అంబీయా 19-20)

దేవదూతల సంఖ్య ఎంత ఎక్కువగా ఉందంటే, వారి సంఖ్య ఖచ్చితంగా ఎంతో కేవలం "అల్లాహ్" కు మాత్రమే తెలుసు. బుఖారీ మరియు ముస్లిం హదీసు పుస్తకాలలో అనస్ బిన్ మాలిక్ (రజి) ద్వారా ఉల్లేఖించ బడిన హదీసు లో ఇలా ఉంది "అల్లాహ్" ద్వారా ప్రసాదించబడిన మేరాజ్ యాత్రలో ఆకాశంలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముందు బైతుల్ మామూర్ గృహం ప్రవేశ పెట్టబడింది. అందులో ప్రతి దినం 70,000 మంది దైవదూతలు నమాజు చేస్తారు. వారు నమాజు చేసి బయటకు వస్తే అందులోకి ప్రవేశించే అవకాశం వారికి మరెన్నటికీ రాదు."

దైవదూతలపై విశ్వాసంలో 4 విషయాలున్నాయి:

**మొదటిది**: దైవదూతల ఉనికిని విశ్వసించుట:

**రెండవది:** ఖుర్ఆన్ మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క ప్రామాణికమైన హదీసుల (Authentic Ahaadeeth) ద్వారా ఏ దైవదూతల పేర్లు మనకు తెలియునో ఆ దైవదూతల పై విశ్వాసముంచుట (ఉదా: జిబ్రీల్ అలైహిస్సలాం), మరియు మనకు ఎవరి పేర్లయితే తెలియదో, ఆ దైవదూతల పై ఉమ్మడిగా విశ్వాసముంచుట.

**మూడవది**: ఖుర్ఆన్ మరియు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) హదీసుల ద్వారా మనకు ఏ దైవదూతల గుణవిశేషాలను గురించి తెలియునో వాటిని విశ్వసించుట. ఉదా: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జిబ్రీల్ అలైహిస్సలాంను గురించి తెలియజేస్తూ "అల్లాహ్" జిబ్రీల్ అలైహిస్సలాం ఏ విధంగానైతే సృష్టించాడో, నేను ఆయనను నిశ్చయంగా అదే రూపంలో చుసానని. ఆయనకు ఆరు వందల రెక్కలున్నాయని. అవి మొత్తం ఆకాశాన్ని ఆవరించాయని తెలిపారు.

"అల్లాహ్" యొక్క ఆజ్ఞానుసారం దైవదూతలు మానవరూపం కూడా ధరిస్తారు అనే విషయం కూడా వాస్తవమే. జిబ్రీల్ అలైహిస్సలాం కొరకు జరిగినట్లుగా అల్లాహు తఆలా ఆయనను మరియం (అలైహిస్సలాం) వద్దకు పంపినపుడు, ఆయన పూర్తిగా మానవరూపంలోనే ప్రత్యక్షమైనారు. అదే విధంగా ఒకసారి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన సహాబాతో (సహచరులతో) కూర్చుని ఉండగా జిబ్రీల్ అలైహిస్సలాం ఆయన వద్దకు వచ్చినపుడు మానవరూపంలో వచ్చారు. (ఈ హదీసును సవివరంగా సహీ ముస్లిం హదీసు పుస్తకం లో చూడగలరు). అదే విధంగా, "అల్లాహ్" ఇబ్రాహీం మరియు లూత్ అలైహిముస్సలాంల వద్దకు పంపిన దైవదూతలు కూడా మానరూపంలోనే ఉండిరి.

**నాలుగవది**: ఏ దైవదూతల యొక్క విధులను గురించి మనకు తెలియునో, "అల్లాహు తఆలా" యొక్క అజ్ఞానుసారం దైవదూతలు ఆ విధులను నిర్వర్తిస్తారని విశ్వసించుట. ఉదా:

- దైవదూతలు "అల్లాహ్" యొక్క ఘనతను, కీర్తిని అనునిత్యం (పగలు-రేయి అనే తేడా లేకుండా), ఒక్కింత కూడా అలసట చెందకుండా స్తుతిస్తూనే ఉంటారు.
- అదే విధంగా దైవదూతలలో కొందరికి కొన్ని ప్రత్యేకమైన విధులున్నాయి. ఉదాహరణకు జిబ్రీల్ అలైహిస్సలాం "అల్లాహ్" యొక్క వహీ (దివ్య వాణి)ని "అల్లాహ్" యొక్క ప్రవక్తలకు, సందేశహరులకు చేరవేసే పనిలో నియమితులై ఉన్నారు.
- అదే విధంగా మీకాయీల్ అలైహిస్సలాం "అల్లాహ్" యొక్క ఆజ్ఞతో వర్షం కురిపించడానికి, మరియు మొక్కలు, వృక్షాల కొరకు నియమించబడినారు.
- అదే విధంగా ఇస్రాఫీల్ అలైహిస్సలాం శంఖం ఊదడానికి నియమించబడినారు. "అల్లాహ్"యొక్క ఆజ్ఞతో ప్రళయం సంభవించడానికి ఆయన మొదటిసారి శంఖం ఊదుతారు. అపుడు అందరూ చనిపోతారు. రెండవసారి శంఖం ఊదినపుడు అందరూ తమతమ సమాధులలోనుంచి సజీవులై లేచి నిలబడతారు.
- నరకంపై నియమితుడైన దైవదూత పేరు "మాలిక్". ఈయనను "ఖాజిన్ అన్-నార్" అనికూడా అంటారు.
- అదే విధంగా మరణించు సమయంలో ఆత్మలను బయటకు తీయడానికి "మలికుల్ మౌత్" నియమితుడై ఉన్నాడు.
- అదే విధంగా తల్లి గర్భంలోని పిండం పై నియమితులైన దైవదూతలు, మానవుడు తన తల్లి గర్భంలో నాలుగు నెలలు పూర్తిచేసిన తరువాత, "అల్లాహ్" ఒక దైవదూతను ఆ పిండం వద్దకు పంపుతూ "ఈ జీవికి సంబంధించి – అతని ఉపాధి గురించి, అతని మరణాన్ని గురించి, అతని ఆచరణ వ్యవహారాల (అమల్) గురించి, అతను సత్పురుషుడు అవుతాడా, దుర్జనుడు అవుతాడా అనే విషయాన్ని గురించి వ్రాయి". అని ఆజ్ఞాపిస్తాడు.

- అదే విధంగా "అల్లాహ్" యొక్క ఆజ్ఞతో ఆదం సంతానపు రక్షణ బాధ్యతపై నియమితులైఉన్న దైవదూతలు కూడా ఉన్నారు.

- అదే విధంగా మానవుల ఆచరణ వ్యవహారాలను (అమల్) పరిరక్షిస్తూ, వారు చేసే పనులను ఎప్పటికప్పుడు తమ పుస్తకాలలో గ్రంథస్తం చేసే బాధ్యత పై నియమితులైన దైవదూతలు కూడా ఉన్నారు. ప్రతి మనిషికి అతని కుడి భుజంపై ఒక దైవదూత, ఎడమ భుజంపై ఒక దైవదూత, ఉంటారు. వారు ఆ మనిషి చేసే అన్ని పనులను, అతని ఆచరణను, అతని వ్యవహారాలను ఎప్పటికప్పుడు గ్రంథస్తం చేస్తూ ఉంటారు.

- అదే విధంగా మనిషి చనిపోయినపుడు అతనిని ఖననం చేసిన తర్వాత, అతని సమాధిలో అతనిని ప్రశ్నించే బాధ్యత పై నియమితులైన దైవదూతలు కూడా ఉన్నారు. ఇద్దరు దైవ దూతలు వచ్చి అతని ప్రభువు (రబ్), అతని ధర్మం (దీన్), మరియు అతని ప్రవక్త గురించి ప్రష్నిస్తారు .

## దైవదూతలపై విశ్వాసం వల్ల చాలా గొప్ప ప్రయోజనాలు కలుగును, వాటిలో కొన్ని:

**ఒకటవది:** దైవదూతలపై విశ్వాసం వల్ల "అల్లాహు తఆలా" యొక్క ఘనత, గొప్పదనం, ఆయన ఎంతటి శక్తిమంతుడో తెలుస్తుంది. నిశ్చయంగా సృష్ఠి యొక్క గొప్పదనం, సృష్ఠికర్త గొపాదనానికి నిదర్శనం.

**రెండవది:** ఆదము సంతానముపట్ల "అల్లాహ్" యొక్క ప్రత్యేకమైన శ్రద్ధ మనల్ని "అల్లాహ్" కు కృతజ్ఞులమై ఉండాలనే జ్ఞానాన్నిస్తుంది. ఎందుకంటే, దైవదూతల్లో కొందరిని "అల్లాహ్" ప్రత్యేకించి మానవాళి రక్షణకై మరియు వారి కర్మలను గ్రంథస్థం చేయడానికి మరియు వారి బాగోగులు చూడడానికి నియమించాడు.

**మూడవది:** అల్లహ్ యొక్క ప్రతి ఆజ్ఞను శిరసావహించి, ప్రతి నిత్యం ఆయనను ఆరాధించడం కారణంగా దైవదూతలను ప్రతి విశ్వాసి ప్రేమించాలి.

దారితప్పిన కొంతమంది, దైవదూతలు శరీరాలు కలిగి ఉండడాన్ని నిరాకరిస్తారు. (అంటే దైవదూతలకు ఒక ఆకారంగానీ, శరీరంగానీ, ఒక అస్థిత్వంగానీ లేదు అని వీరి అభిప్రాయం). కంటికి కనిపంచని, సృష్టిలోని ప్రతి జీవిలోనూ సహజంగా మంచి చేయాలి అనే భావనకు ఉండే శక్తియే దైవదూతలు అని వారంటారు.

వారి ఈ అభిప్రాయం వలన "అల్లాహ్" యొక్క గ్రంధాన్ని, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సున్నత్ (సూక్తులను), మరియు ముస్లిం సమాజం యొక్క ఏకాభిప్రాయాన్ని తిరస్కరిండమే అవుతుంది. వీరి ఈ అభిప్రాయం తప్పు అనడానికి దివ్యఖుర్ఆన్ లోని "అల్లాహ్" యొక్క ఈ వాక్యాన్ని చూడండి:

﴿ الحَمْدُ للهِ فَاطِرِ السَّمَاوَاتِ وَالأَرْضِ جَاعِلِ المَلَائِكَةِ رُسُلًا أُولِي أَجْنِحَةٍ مَثْنَى وَثُلَاثَ وَرُبَاعَ يَزِيدُ فِي الخَلْقِ مَا يَشَاءُ إِنَّ اللهَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيرٌ (1) ﴾. [فاطر].

"భూమ్యాకాశాలు సృష్టించిన "అల్లాహ్" కే సకల ప్రశంసలు శోభిస్తాయి. ఆయన దైవదూతలను సందేశహరులుగా నియమించాడు. ఆ దైవదూతలలో కొందరికి రెండేసి రెక్కలు, మరికొందరికి మూడేసి రెక్కలు, ఇంకొందరికి నాల్గేసి రెక్కలు ఉన్నాయి. ఆయన తానుకోరిన విధంగా తన సృష్టితాల రూపకల్పనలో (కొన్ని అవయవాలను) అదనంగా చేర్చుతాడు. నిస్సందేహంగా "అల్లాహ్" ప్రతిపనీ చేయగల సమర్ధుడు, సర్వ శక్తిమంతుడు." (సూరా ఫాతిర్ – 1)

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మహితోక్తులలో నుంచి ఈ హదీసును గమనించండి: "శుక్రవారం నాడు మస్జిద్ యొక్క ప్రతి ద్వారంవద్ద దైవదూతలు హాజరై ఉంటారు. మస్జిద్ లో ప్రవేశించే విశ్వాసుల పేర్లను, వారు ప్రవేశించే క్రమంలో వరుసగా వ్రాస్తూ ఉంటారు. ఇమాం తన స్థానంలో (మెంబర్ పై) వచ్చి కూర్చుంటూనే, తమ పుస్తకాలు మూసివేసి (తాముకూడా) విశ్వాసులతో పాటు కూర్చుని నిశ్శబ్దంగా ఇమాం యొక్క ప్రసంగాన్ని వింటారు " (సహీ బుఖారి).

పై రెండు ఉదాహరణలు దైవదూతలు అస్థత్వంగలవారని, దైవదూతలకు శరీరం, ఆకారం కూడా ఉంటుందని నిర్ద్వంద్వంగా, నిస్సందేహంగా నిరూపిస్తున్నాయి.

## 'జిన్నాతుల' (జిన్నుల)' యందు విశ్వాసం

'జిన్నులు' "అల్లాహ్" చే అగ్నితో సృష్టించబడిన అగోచర ప్రపంచానికి (కంటికి కనిపించని ప్రపంచానికి) చెందినవారు. "అల్లాహ్" వీరిని మానవుణ్ణి సృష్టించడానికి ముందే సృష్టించాడు. దివ్యఖుర్ఆన్ లో "అల్లాహ్" ఈ విధంగా అంటున్నాడు:

﴿ وَلَقَدْ خَلَقْنَا الإِنْسَانَ مِنْ صَلْصَالٍ مِنْ حَمَإٍ مَسْنُونٍ (26) وَالجَانَّ خَلَقْنَاهُ مِنْ قَبْلُ مِنْ نَارِ السَّمُومِ (27) ﴾.
[الحجر].

"మేము మానవుణ్ణి కుళ్ళి ఎండిపోయిన మట్టితో సృజించాము. అంతకు ముందు మేము జిన్నులను ఉష్ణవాయువుతో కూడిన అగ్నిజ్వాలతో సృజించాము" (సూరా అల్-హిజ్ర్ 26, 27)

మానవులకుమల్లేనే జిన్నులు కూడా ధర్మానికి కట్టుబడి ఉండడం, అల్లాహ్ ఆయన ఆజ్ఞలను శిరసావహించడం, ఆయన నిషేధించిన విషయాలనుంచి తమను తాము రక్షించుకుంటూ దూరంగా ఉండడం, విధిగా నిర్ణయించబడింది. వారిలోనూ విశ్వాసులు, అవిశ్వాసులూ ఉన్నారు. వారిలోనూ "అల్లాహ్" ను శిరసావహించే పరమ భక్తులూ ఉన్నారు, భయభక్తులు లేని పరమ నికృష్టులూ ఉన్నారు. దివ్యఖుర్ఆన్ లో వారిని గురించి "అల్లాహ్" ఈ విధంగా అంటున్నాడు:

﴿ وَأَنَّا مِنَّا الْمُسْلِمُونَ وَمِنَّا القَاسِطُونَ فَمَنْ أَسْلَمَ فَأُولَئِكَ تَحَرَّوْا رَشَدًا (14) وَأَمَّا القَاسِطُونَ فَكَانُوا لِجَهَنَّمَ حَطَبًا (15) ﴾
[الجنّ].

"మనలో కొందరు "అల్లాహ్" కు విధేయులైన (ముస్లింలైన) వారున్నారు. కొందరు సత్యానికి విముఖులైన వారున్నారు. కనుక ఎవరు విధేయతా మార్గం (ఇస్లాం) అవలంబిస్తారో వారు ముక్తిమార్గం పొందినట్లే. అలాగే ఎవరు సత్యానికి విముఖులవుతారో వారు నరకానికి సమిధలైపోతారు" (సూరా అల్-జిన్న్ 14,15)

మరో ఆయతులో జిన్నాతులను గురించి "అల్లాహ్" ఈ విధంగా అంటున్నాడు:

﴿ وَأَنَّا مِنَّا الصَّالِحُونَ وَمِنَّا دُونَ ذَلِكَ كُنَّا طَرَائِقَ قِدَدًا (11) ﴾. [الجنّ].

"మనలో కొందరు సజ్జనులు ఉన్నారు, మరికొందరు దుర్జనులు ఉన్నారు. మనం విభిన్న (మత)వర్గాలుగా చీలిపోయి ఉన్నాం" (సూరా అల్-జిన్న్ 11)

అంటే మానవుల మాదిరిగానే జిన్నులు కూడా విభిన్న వర్గాలుగా విడిపోయిన వారు, మరియు కోరికలకు బానిసలైన వారు కూడా ఉన్నారు. వారిలోని అవిశ్వాసము మానవులకుమల్లే నరకంలో ప్రవేశిస్తారని, మరియు విశ్వాసులు స్వర్గంలో ప్రవేశిస్తారని ఉమ్మడి ఏకాభిప్రాయం. దివ్యఖుర్ఆన్ లో "అల్లాహ్" ఈ విధంగా అంటున్నాడు:

﴿ وَلِمَنْ خَافَ مَقَامَ رَبِّهِ جَنَّتَانِ (46) فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ (47) ﴾. [الرَّحمن].

"విశ్వప్రభువైన "అల్లాహ్" ముందు నిలబడి తన కర్మలకు సమాధానం ఇచ్చుకోవలసి ఉంటుందని భావించి భయభక్తులతో జీవతం గడిపిన ప్రతి వ్యక్తికీ రెండు (స్వర్గ) వనాలు లభిస్తాయి (46) కనుక (మానవులారా, జిన్నులారా) మీ ప్రభువు ప్రసాదించే ఏయే వరాలు మీరు నిరాకరిస్తారు? (47)" (సూరా అల్-రహ్మాన్ 46, 47)

మానవులకు లాగానే జిన్నులలో కూడా దౌర్జన్యం (అన్యాయం) కనిపిస్తాయి. ఒక హదీసె-ఖుద్సీ లో "అల్లాహ్" ఈ విధంగా అంటున్నాడు:

"ఓ నా దాసులారా, నిశ్చయంగా దౌర్జన్యం చేయడం నాపై నేను నిషేధించుకున్నాను. మరియు దానిని మీ మధ్య కూడా నిషేధించాను. కనుక మీరు ఒకరిపై మరొకరు దౌర్జన్యం చేసుకోకండి." (ముస్లిం హదీసు).

"అల్లాహ్" తరఫు నుంచి ఇంత స్పష్టమైన మార్గదర్శకత్వం ఉన్నప్పటికీ, అపుడపుడు జిన్నులు మానవులపై, మానవులు జిన్నులపై, దౌర్జన్యం చేస్తూనే ఉంటారు. ఏ విధంగానంటే, మానవులు కాలకృత్యాలు తీర్చుకోవడానికి వెళ్ళినపుడు, నీళ్ళులేని సందర్భాలలో తమను శుభ్రపరచుకోవడానికి ఎముకలనో, ఎండిపోయిన పేడ పిడకలనో ఉపయోగిస్తుంటారు. ఇది మానవులు జిన్నులపై చేసే దౌర్జన్యం.

సహీ ముస్లింలో అబ్దుల్లాహ్ ఇబ్నె మసూద్ ఇలా ఉల్లేఖిస్తున్నారు: "ఒకసారి జిన్నులు తమ ఆహారానికి సంబంధించి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రశ్నించాయి. దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సమాధానం చెప్పారు "అల్లాహ్" పేరు ఉచ్చరించబడిన ప్రతి ఎముక మీకు ఆహారమే. అటువంటి ఎముక పూర్వం కన్నా ఎక్కువ మాంసం కలిగి ఉన్న స్థితిలో మీ చేతికి వస్తుంది. పశువులయొక్క పేడ మీ పశువులకు ఆహారం అవుతుంది." (ముస్లిం హదీసు).

సహీ ముస్లింలోని మరో హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారు: "మీరు ఆ రెండు వస్తువులను (ఎముకలు, పేడ పిడకలను) (కాలకృత్యాలు తీర్చుకున్న తర్వాత) మిమ్మల్ని శుభ్రపరచుకోవడానికి ఉపయోగించకండి. ఎందుకంటే అవి మీ సోదరుల (జిన్నుల) ఆహారం కనుక" (ముస్లిం హదీసు).

## జిన్నులద్వారా మానవులు దౌర్జన్యానికి గురౌతారనడానికి ఉదాహరణలు:

1. మానవుల హృదయాలలో కలతలు రేకిత్తిస్తూ, వారిని ఆవహించుకుంటాయి.

2. మానవులను భయపెట్టిస్తూ, వారి హృదయాలలో భయోత్పారాన్ని కలుగజేస్తాయి. ముఖ్యంగా మానవులు వారిని శరణు వేడుకున్నపుడు.ఈ విషయాన్ని గురించి ప్రకటిస్తూ దివ్యఖుర్ఆన్ లో "అల్లాహ్" ఈ విధంగా అంటున్నాడు:

﴿ وَأَنَّهُ كَانَ رِجَالٌ مِنَ الإِنْسِ يَعُوذُونَ بِرِجَالٍ مِنَ الجِنِّ فَزَادُوهُمْ رَهَقًا (6) ﴾. [الجنّ].

కొందరు మానవులు జిన్నులలో కొందరి రక్షణ కోరుతున్నారు. ఈ విధంగా వారు జిన్నుల గర్వాన్ని మరింత అధికం చేశారు" (సూరా అల్-జిన్న్ 6)

3. జిన్నులు మానవులను మూర్ఛపోయేలా చేసి క్రింద పడవేస్తాయి. మూర్ఛ రెండు రకాలు. మొదటిది జిన్నులవలన మరియు రెండవది మూర్ఛరోగం వలన.

# 3. "అల్లాహ్"చే అవతరింపజేయబడిన దైవగ్రంథముల యందు విశ్వాసం

దైవ గ్రంథములపై విశ్వాసము అనగా: దైవ గ్రంథములున్నాయని, వాటిని అల్లాహ్ కాలానుగుణంగా తన ప్రవక్తలపై మరియు సందేశహరులపై అవతరింపజేశాడని పటిష్ఠంగా విశ్వసించడం. దివ్య ఖుర్ఆన్ విషయంలో విశ్వాసం ఎలా ఉండాలంటే 'దివ్య ఖుర్ఆన్ ముందుగా అవతరించిన గ్రంథాలన్నింటినీ రద్దు చేసిందని, వాటికన్న ఖుర్ఆన్ గ్రంథానికి అల్లాహు తఆలా ఎన్నో ప్రాముఖ్యతలు ప్రసాదించాడని, మరియు ఈ గ్రంథం అల్లాహ్ నోట నిజంగా వెలువడిన మాట అని దృఢంగా విశ్వసించడం.

'దైవగ్రంథములు' అంటే ఇక్కడ అర్థం, మానవాళిపై తనయొక్క కరుణా, కటాక్షాల కారణంగా, వారికి (మానవాళికి) మార్గదర్శకత్వంగా, రుజుమార్గం చూపుటకు, తద్వారా ఇహలోకంలో సుఖశాంతులు మరియు పరలోకంలో సాఫల్యం సాధించుటకొరకు, "అల్లాహ్" తన సందేశహరుల పై అవతరింపజేసిన గ్రంథములని అర్థం.

"దైవగ్రంథముల పై విశ్వాసము" లో 4 విషయాలున్నాయి:

1. దైవగ్రంథములన్నీ వాస్తవంగా "అల్లాహ్" నుండి అవతరించినాయని విశ్వసించుట.

2. మనకు ఏ గ్రంథాల పేర్లయితే తెలియునో వాటిని పేర్లతో సహా విశ్వసించడం. ఉదా: ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) పై అవతరించిన ఖుర్ఆన్ గ్రంథం, మూసా (అలైహిస్సలాం) పై అవతరించిన తౌరాతు గ్రంథము, ఈసా (అలైహిస్సలాం) పై అవతరంచిన ఇంజీలు గ్రంథము, మరియు దావూదు (అలైహిస్సలాం) పై అవతరించిన జబూర్ గ్రంథము, అదే విధంగా "అల్లాహ్" అవతరింపజేసిన, మనకు పేర్లు తెలియని గ్రంథాలన్నిటినీ ఉమ్మడిగా విశ్వసించుట.

3. దైవ గ్రంథాలు తెలిపిన సత్యమైన విషయాలను ధృవపరచడం. ఉదా: ఖుర్ఆన్ తెలిపిన విషయాలు, మరియు ఖుర్ఆన్ కన్నా ముందు అవతరించిన గ్రంథములలోని మార్పులు చేర్పులకు గురికాని విషయాలను సత్యమైనవిగా విశ్వసించుట.

4. దైవగ్రంథాలలో ("అల్లాహ్" చే) రద్దుచేయబడని ఆజ్ఞలను సంతోషంతో మనస్ఫూర్తిగా అంగీకరించి వాటిపై అమలుచేయుట – అందులోని వివేకం, వివేచన (దూరదృష్టి) మన మేధస్సుకు అందినా, అందకపోయినా కూడా. ముఖ్యంగా గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటంటే, ఖుర్'ఆన్ అవతరణతో, అంతకుముందు అవతరించిన దైవగ్రంథాలన్నీ రద్దయినాయి. దివ్యఖుర్'ఆన్ లో "అల్లాహ్" ఈ విధంగా అంటున్నాడు:

﴿وَأَنْزَلْنَا إِلَيْكَ الكِتَابَ بِالحَقِّ مُصَدِّقًا لِمَا بَيْنَ يَدَيْهِ مِنَ الكِتَابِ وَمُهَيْمِنًا عَلَيْهِ ....(48) ﴾. [المائدة]

"మరియు - చివరికి మేము సత్యపూరితమైన ఈ గ్రంథం నీ పై అవతరింపజేశాం. ఇది ఇంతకు పూర్వం వచ్చిన దివ్యగ్రంథాలను ధృవీకరిస్తోంది. వాటన్నిటి సారాంశం కలిగి ఉంది." (సూరా మాయిదా – 48)

కనుక కేవలం ఖుర్'ఆన్ ఆమోదించిన ఆజ్ఞలను తప్ప, ఆగ్రంథాలలోని మరే ఇతర ఆజ్ఞలపై, లేదా చట్టాలపై అమలు చేయరాదు.

**<u>దివ్యగ్రంథాల పై విశ్వాసం వల్ల విశ్వాసికి చాలా ప్రయోజనాలు కలుగుతాయి - ఈ క్రింద పేర్కొనబడినవి కొన్ని :</u>**

1. అల్లాహ్ ప్రతి జాతి వారికి సన్మార్గం చూపేందుకు దివ్య గ్రంథాలను పంపడాని బట్టి ఆయన తన దాసులపై ఎంత శ్రద్ధవహిస్తున్నాడనే విషయం అర్థమవుతుంది.

2. (దివ్యగ్రంథాలలో), ఆయా జాతిప్రజలకు, వారి వారి కాలానికి అణుగుణంగా తగిన (దైవ శాసనాలు) చట్టాలను అవతరింపజేయడంలో "అల్లాహ్" యొక్క అపారమైన వివేచనను అర్థం చేసుకునే భాగ్యంకలుగుతుంది. దివ్యఖుర్'ఆన్ లో "అల్లాహ్" ప్రకటించిన విధంగా:

﴿لِكُلٍّ جَعَلْنَا مِنكُمْ شِرْعَةً وَمِنْهَاجًا .........(48) ﴾. [المائدة].

"మేము మీలో ప్రతి సముదాయానికి ఒక ప్రత్యేక ధర్మశాస్త్రాన్ని, ఒక ప్రత్యేక ఆచరణ విధానాన్ని నిర్ణయించాము." (సూరా మాయిదా – 48)

ఇంత గొప్ప అనుగ్రహం ప్రసాదించినందువలన, మనము అల్లహ్ కు కృతజ్ఞతలు తెలపాలి.

## 4. "అల్లాహ్" యొక్క ప్రవక్తల పై విశ్వాసము

"అల్లాహ్" యొక్క ప్రవక్తలపై విశ్వాసము" అనగా, ప్రతిజాతి లోనూ "అల్లాహ్" తన సందేశహరులను "ఎటువంటి భాగస్వాములు లేని కేవలం ఒక్క అల్లాహ్ ను మాత్రమే ఆరధించండి. ఆయనను వదిలి వేటినైతే ప్రజలు ఆరాధిస్తున్నారో, వాటన్నింటిని తిరస్కరించండి" అనే సందేశంతో పంపినాడని దృఢంగా విశ్వసించడం. మరియు దైవప్రవక్తలందరూ అమితమైన దైవభీతి కలవారని, అత్యంత నిజాయితీ పరులని, అత్యంత విశ్వసనీయులని, "అల్లాహ్" యొక్క ఆజ్ఞలను, సందేశాలను విశ్వప్రజల ముందు (మానవులు మరియు జిన్నుల ముందు) స్థాపించారని – విశ్వసించుట.

"అర్-రుసుల్" అనే పదం "రసూల్" అనే పదానికి బహువచనం. ఇది "ముర్సల్" అనే పదం యొక్క అర్థంలో ఉపయోగించబడుతుంది. "ముర్సల్"అంటే పంపబడిన అని అర్థం. అంటే ఏదైనా వస్తువు లేక విషయం, సందేశం లేక ఏదైనా వార్తతో పంపబడినవాడు అని అర్థం. "అర్-రసూల్" అంటే ఇక్కడ మానవులలో ఎవరి పైనైనా "అల్లాహ్" నుండి దైవశాసనం మరియు దైవాజ్ఞ "వహీ" అవతరింపబడి, ఆ "వహీ"ని ప్రజలకు చేరవేసేందుకు "అల్లాహ్" చే ఆజ్ఞాపించజడిన వాడు అని అర్థం. మానవాళికి మార్గదర్శకత్వంగా "అల్లాహ్" పంపిన మొట్టమొదటి ప్రవక్త "నూహ్ అలైహిస్సలాం". చిట్టచివరి ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారు. దివ్య ఖుర్'అన్ లో "అల్లాహ్" ఈ విధంగా అంటున్నాడు:

﴿إِنَّا أَوْحَيْنَا إِلَيْكَ كَمَا أَوْحَيْنَا إِلَى نُوحٍ وَالنَّبِيِّينَ مِنْ بَعْدِهِ .....(163)﴾. [النساء].

"(ముహమ్మద్)! మేము నూహ్ కు, అతని తర్వాత వచ్చిన ప్రవక్తలకు ఏవిధంగా దివ్యజ్ఞానం అందజేశామో నీకూ అలాగే అందజేస్తున్నాము....." (సూరా నిసా 163)

సహీ బుఖారి హదీసు పుస్తకంలో (ప్రళయదినంనాడు) ప్రజలు తమ కొరకు సిఫార్సు చేయమని వేడుకునే విషయానికి సంబంధించిన అనస్ బిన్ మాలిక్ రదియల్లాహు అన్హు ద్వారా ఉల్లేఖించబడిన హదీసులో ఇలా ఉంది:

"ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు "ప్రళయదినంనాడు జనులు ఆదం అలైహిస్సలాం వద్దకు వచ్చి తమను గురించి ("అల్లాహ్" వద్ద సిఫార్సు చేయమని వేడుకుంటారు. దానికి ఆయన వారికి క్షమాపణ చెప్పి మీరు తన మొట్టమొదటి సందేశహరునిగా పంపిన నూహ్ అలైహిస్సలాం వద్దకు వెళ్ళండి" అని అంటారు" అని అనస్ రదియల్లాహు అన్హు పూర్తి హదీసును ఉల్లేఖించారు. (సహీ బుఖారీ).

దివ్యఖుర్'అన్ లో "అల్లాహ్" ముహమ్మద్ సల్లల్లాహుఅలైహివసల్లం గురించి ఈవిధంగా అంటున్నాడు:

﴿مَا كَانَ مُحَمَّدٌ أَبَا أَحَدٍ مِنْ رِجَالِكُمْ وَلَكِنْ رَسُولَ اللهِ وَخَاتَمَ النَّبِيِّينَ وَكَانَ اللهُ بِكُلِّ شَيْءٍ عَلِيمًا (40)﴾. [الأحزاب].

"(ప్రజలారా!) ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) మీ పురుషుల్లో ఎవరికీ తండ్రికాడు. ఆయన అల్లాహ్ యొక్క సందేశహరుడు. దౌత్యపరంపరను అంతమొందించిన అంతిమ దైవప్రవక్త. అల్లాహ్ సమస్త విషయాలు ఎరిగినవాడు" (సూరా అల్-అహ్ జాబ్ 40).

ప్రపంచంలో- సందేశహరులు పంపబడని, మరియు ఆయా సందేశహరుల ద్వారా ఆయా జాతి ప్రజలకొరకు దైవశాసనం, చట్టం (షరియత్) పంపబడని జాతి ఏ ఒక్కటి కూడా లేదు. నిజానికి ప్రతి జాతి ప్రజలవద్దకు అల్లాహ్ తన ప్రవక్తలను (రసూల్) పంపి వారికోసం మార్గదర్శకత్వంగా తన ఆజ్ఞలను, శాసనాలను, చట్టాలను అవతరింపజేసినాడు. సందేశహరుల తరువాత ప్రవక్తలను పంపి అంతకు ముందు ఉన్న షరియత్ ను వహీ (దివ్య వాణి) ద్వారా పునఃస్థాపింపజేసినాడు. దివ్య ఖుర్'అన్ లో "అల్లాహ్" ఈ విధంగా అంటున్నాడు:

﴿ وَلَقَدْ بَعَثْنَا فِي كُلِّ أُمَّةٍ رَسُولًا أَنِ اُعْبُدُوا اللهَ وَاجْتَنِبُوا الطَّاغُوتَ ........(36) ﴾. [النحل].

"మేము ప్రతి జాతిలోనూ ప్రవక్తలను ప్రభవింపజేశాము. వారి ద్వారా "అల్లాహ్" ను ఆరాధించండి. దుష్టశక్తిని ఆరాధించకండి" అని అందరికీ బోధపర్చాము......" (సూరా అల్-నహల్ 36)

దివ్య ఖుర్'అన్ లో మరోచోట "అల్లాహ్" ఈ విధంగా అంటున్నాడు:

﴿ إِنَّا أَرْسَلْنَاكَ بِالحَقِّ بَشِيرًا وَنَذِيرًا وَإِنْ مِنْ أُمَّةٍ إِلَّا خَلَا فِيهَا نَذِيرٌ (24) ﴾. [فاطر].

"మేము నిన్ను శుభవార్త అందజేసేవానిగా, భయపెట్టే వానిగా చేసి సత్యాన్నిచ్చి పంపాము. ప్రతిజాతి లోనూ హెచ్చరించేవాడు ఆవిర్భవించాడు" (సూరా ఫాతిర్ 24)

మరియు దివ్య ఖుర్'అన్ లో మరోచోట "అల్లాహ్" ఈ విధంగా అంటున్నాడు:

﴿ إِنَّا أَنْزَلْنَا التَّوْرَاةَ فِيهَا هُدًى وَنُورٌ يَحْكُمُ بِهَا النَّبِيُّونَ الَّذِينَ أَسْلَمُوا لِلَّذِينَ هَادُوا وَالرَّبَّانِيُّونَ وَالأَحْبَارُ بِمَا اسْتُحْفِظُوا مِنْ كِتَابِ اللهِ وَكَانُوا عَلَيْهِ شُهَدَاءَ....... (44) ﴾. [المائدة].

"మేము కాంతి, సన్మార్గం గల తౌరాత్ గ్రంథం అవతరింపజేశాము. అల్లాహ్ కు విధేయులైన ప్రవక్తలందరూ దాని ప్రకారమే యూదుల వ్యవహారాలు పరిష్కరిస్తుండేవారు. అలాగే ధర్మవేత్తలు, ధర్మశాస్త్రనిపుణులు కూడా. వారికే దైవగ్రంథ పరిరక్షణ బాధ్యత ఇవ్వబడింది. దానికి వారే సాక్షులుగా ఉన్నారు" (సూరా అల్-మాయిదా 44)

ఈ సందేశహరులందరూ కూడా మానవులే. వీరిలో 'ప్రభువు' (రబ్) కాగలిగే, లేదా 'పూజలు, ప్రార్థనలు, ఆరాధనలు' స్వీకరించే ఏ ప్రత్యేకత గానీ లేదు. వీరిలో 'రుబూబియత్' కు గానీ, 'ఉలూహియత్' కు గానీ సంబంధించి ఏ ఒక్క ప్రత్యేకతగానీ లేదు.ప్రవక్తలందరి నాయకుడు (సర్దారు), మరియు అల్లాహ్ వద్ద అత్యంత ఉన్నత స్థానం కలిగియున్న ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ను అల్లాహ్ సుబ్-హానహు వతఆలా ఖురఆన్ లో ఏమని ఆదేశిస్తున్నాడో చూడండి:

﴿ قُلْ لَا أَمْلِكُ لِنَفْسِي نَفْعًا وَلَا ضَرًّا إِلَّا مَا شَاءَ اللهُ وَلَوْ كُنْتُ أَعْلَمُ الغَيْبَ لَاسْتَكْثَرْتُ مِنَ الخَيْرِ وَمَا مَسَّنِيَ السُّوءُ إِنْ أَنَا إِلَّا نَذِيرٌ وَبَشِيرٌ لِقَوْمٍ يُؤْمِنُونَ (188) ﴾. [الأعراف].

"ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)! వారికిలా స్పష్టంగా చెప్పు, "నేను స్వయంగా నాకోసం ఎలాంటి లాభంగాని, నష్టంగాని కలిగించుకునే శక్తి లేదు నాలో. ఏదైనా జరగాలంటే అల్లాహ్ తలిస్తేనే

జరుగుతుంది. నాకే గనక అతీంద్రియ శక్తులు ఉంటే నాకు కావాల్సిన ప్రయోజనాలను సమకూర్చుకునే వాడిని, మరియు నాకు ఎన్నడూ ఎలాంటి నష్టం వాటిల్లదు. నేను (పరలోక దుష్పరిణామాలను గురించి ప్రజలను) హెచ్చరిస్తూ, నా బోధనలను విశ్వసించే వారికి (స్వర్గ) శుభవార్త అందజేసే వాడిని మాత్రమే." (సూరా అల్-ఆరాఫ్ 188).

దివ్య ఖుర్ఆన్ లో మరోచోట అల్లాహ్ ఇలా అంటున్నాడు:

قُلْ إِنِّي لَا أَمْلِكُ لَكُمْ ضَرًّا وَلَا رَشَدًا (٢١) قُلْ إِنِّي لَنْ يُجِيرَنِي مِنَ اللهِ أَحَدٌ وَلَنْ أَجِدَ مِنْ دُونِهِ مُلْتَحَدًا] الجنّ).[٢٢

"ఇలా చెప్పు "మీకు కీడుగానీ, మేలుగానీ చేయడానికి నా చేతిలో చేయడానికి ఏమీ లేదు (21) ఇంకా ఇలా చెప్పు "నన్ను అల్లాహ్ పట్టునుండి ఎవరూ కాపాడలేరు. ఆయన సన్నిధిలో తప్ప మరెక్కడా నాకు రక్షణ లేదు" (సూరా అల్-జిన్న్ – 21, 22).

ఈ ప్రవక్తలు, సందేశహరులు (అందరూ మానవులే కావడం వలన) అందరికీ ఒకే విధమైన స్వాభావిక లక్షణాలు. ఉదాహరణకు, వ్యాధి, మరణం, ఆకలి, దప్పిక, మొదలగులవి. ఇబ్రాహీం అలైహిస్సలాం తన ప్రభువు యొక్క గుణగణాలను తెలిపిన విషయాన్ని అల్లాహ్ ఖుర్'ఆన్ లో ఈ విధంగా వివరిస్తున్నాడు:

وَالَّذِي هُوَ يُطْعِمُنِي وَيَسْقِينِ (79) وَإِذَا مَرِضْتُ فَهُوَ يَشْفِينِ (80) وَالَّذِي يُمِيتُنِي ثُمَّ يُحْيِينِ (81} .] (الشعراء.

"ఆయనే నాకు ఆహారపానీయాలు ప్రసాదిస్తున్నాడు(79) నేను జబ్బుపడితే స్వస్థత కూర్చేవాడు కూడా ఆయనే(80) నాకు మరణం కలిగించేవాడు, (పరలోకంలో) నన్ను పునరుజ్జీవింపజేసేవాడు కూడా ఆ ప్రభువే(81)" (సూరా అల్-షుఅరా 79 – 81)

ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తనను గురించి ఈ హదీసులో ఏమని ప్రస్తావించారో గమనించండి:

"నేను కూడా మీలాగా మానవమాత్రుడినే. ఏవిధంగానైతే మీరు మర్చిపోతారో నేనూ మర్చిపోతాను, కనుక నేను ఏదైనా విషయాన్ని మరచిపోతే నాకు గుర్తు చేయండి" (బుఖారి హదీసు).

అల్లాహు తఆలా తన ప్రవక్తల గుణగణాలను – వారు ఎంతటి దైవభక్తి పరాయణులో, వారి స్థానం ఎంత ఉన్నతమైనదో తెలుపుతూ వారిని పొగిడాడు. వారందరూ తనకు ఎంతటి ప్రీతిపాత్రులో అల్లాహ్ ఖుర్'ఆన్ లో అనేక వాక్యాలలో తెలియజేసాడు. నూహ్ అలైహిస్సలాం గురించి ఈ విధంగా అంటున్నాడు:

إِنَّهُ كَانَ عَبْدًا شَكُورًا (3)

"(వినండి) నూహ్ అల్లాహ్ పట్ల కృతజ్ఞుడైన భక్తుడు" (సూరా అల్ ఇస్రా – 3)

మరియు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గురించి ఈ విధంగా అంటున్నాడు:

﴿تَبَارَكَ الَّذِي نَزَّلَ الفُرْقَانَ عَلَى عَبْدِهِ لِيَكُونَ لِلْعَالَمِينَ نَذِيرًا (1)﴾[الفرقان].

"యావత్తు ప్రపంచవాసులనుహెచ్చరించే నిమిత్తం ఈ ఫుర్ఖన్ (గీటురాయి) ని తన దాసునిపై అవతరింపజేసినవాడు ఎంతో శుభదాయకుడు." (సూరా అల్ ఫుర్ఖాన్ – 1)

అదే విధంగా మిగతా ప్రవక్తలు మరియు సందేశహరుల గురించి కూడా అల్లాహు తఆలా ఖుర్ఆన్ లో చాలా చోట్ల తెలిపాడు. దైవప్రవక్తలైన ఇబ్రాహీం అలైహిస్సలాం, ఇస్ హాఖ్ అలైహిస్సలాం మరియు యాఖూబ్ అలైహిస్సలాంలను గురించి సూరా సాద్ 44,45 ఆయతులలోనూ, ఈసా అలైహిస్సలాం ను గురించి సూరా జుఖ్రుఫ్ 59వ ఆయతులోను, వారంతా తనకు ఎంత ప్రీతిపాత్రమైన వారో తెలియజేసాడు.

ప్రవక్తలపై విశ్వాసములో 4 విషయాలున్నాయి:

1. నిశ్చయంగా సందేశహరులకు అల్లాహుతఆలా తరపున ఇవ్వబడిన ఆ పదవి సత్యమైనదని విశ్వసించుట. కనుక సందేశహరులలొ ఏ ఒక్క సందేశహరుణ్ణి తిరస్కరించినా, వాస్తవానికి ప్రవక్తలందరినీ తిరస్తరించినట్లే, వారందరిపై అవిశ్వాసం ప్రకటించినట్లే. అల్లాహు తఆలా ఖుర్ఆన్ లో తెలిపిన విధంగా:

كَذَّبَتْ قَوْمُ نُوحٍ الْمُرْسَلِينَ (105).

"నూహ్ జాతి ప్రజలు కూడా దైవప్రవక్తలను తిరస్కరించారు" (సూరా అల్ షుఆరా – 105) ఇక్కడ అల్లాహు తఆలా ప్రవక్త నూహ్ అలైహిస్సలాం జాతి ప్రజలను, సందేశహరులను తిరస్కరించిన వారిగా పేర్కొన్నాడు. నిజానికి ఆ జాతి ప్రజలు తిరస్కరించినపుడు నూహ్ అలైహిస్సలాం తప్ప వేరే ఏ ప్రవక్త కూడా లేడు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని చుస్తే, క్రైస్తవులు ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ను తిరస్కరించారు. ఆయనను అనుసరించలేదు. అంటే నిజానికి వారు మర్యం కుమారుడైన ఈసా అలైహిస్సలాం (ఏసుక్రీస్తు) ను కూడా తిరస్కరించినట్లే. ఎలాగంటే ఈసా అలైహిస్సలాం స్వయంగా ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) రాకను గురించి శుభవార్తను తన అనుచరులకు వినిపించారు. ఆ శుభవార్త యొక్క అర్థం ఏమిటంటే నిశ్చయంగా ఆయన (ముహమ్మద్ సల్లల్లాహుఅలైహివసల్లం సందేశహరునిగా వారి

వద్దకు వస్తాడని. అల్లాహ్ ఆయన ద్వారా వారిని మార్గభ్రష్టత్వం నుండీ తీసి సన్మార్గము వైపు మార్గదర్శకత్వం చేస్తాడు అని అర్థం.

2. సందేశహరులలో ఎవరి పేర్లైతే మనకు తెలియునో ఆ సందేశహరులందరినీ విశ్వసించుట. ఉదాహరణకు ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం), ఇబ్రాహీం (అలైహిస్సలాం), మూసా (అలైహిస్సలాం), ఈసా(అలైహిస్సలాం) మరియు నూహ్(అలైహిస్సలాం). ఈ ఐదుగురు, సందేశహరులలోకెల్లా దృఢ సంకల్పంగలవారు. అల్లాహు తఆలా ఖుర్'ఆన్ లో ఇలా తెలిపాడు.

وَإِذْ أَخَذْنَا مِنَ النَّبِيِّينَ مِيثَاقَهُمْ وَمِنْكَ وَمِنْ نُوحٍ وَإِبْرَاهِيمَ وَمُوسَى وَعِيسَى ابْنِ مَرْيَمَ وَأَخَذْنَا مِنْهُمْ مِيثَاقًا غَلِيظًا (7) {الأحزاب}.

"ప్రవక్తా! మేము యావత్ ప్రవక్తల చేత చేయించిన ప్రమాణం జ్ఞప్తికి తెచ్చుకో. మేము నీ చేత కూడా ప్రమాణం చేయించాము. నూహ్, ఇబ్రాహీం, మూసా, మర్యం కుమారుడు ఈసా (అలైహిస్సలాం)ల చేత కూడా ప్రమాణం చేయించాము. " (సూరా అల్ అహ్ జాబ్ – 7)

మరియు ఎవరి పేర్లయితే మనకు తెలియదో వారందరి పై ఉమ్మడి విశ్వాసాన్ని కలిగి ఉండవలెను. ఖర్'ఆన్ లో అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

وَلَقَدْ أَرْسَلْنَا رُسُلًا مِنْ قَبْلِكَ مِنْهُمْ مَنْ قَصَصْنَا عَلَيْكَ وَمِنْهُمْ مَنْ لَمْ نَقْصُصْ عَلَيْكَ (78) غافر

"నీకు పూర్వం అనేక మంది ప్రవక్తలను పంపాము. వారిలో కొందరి స్థితిగతుల్ని నీకు తెలిపాం. మరికొందరి స్థితిగతుల్ని తెలుపలేదు..." (సూరా ఘాఫిర్ 78)

3. ఆయా సందేశహరుల గురించి మనకు తెలిసిన సత్యమైన విషయాలను ధృవీకరించుట.

4. ఆ సందేశహరులలో ఎవరైతే మనవైపుకు పంపబడ్డారో వారి షరియత్ (దైవిక చట్టం) పై అమలు చేయుట. ఆయనే చిట్టచివరి సందేశహరునిగా మానవులందరి వైపు పంపబడిన ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం). ఖుర్అన్ లో అల్లాహు తఆలా ఈ విధంగా అంటున్నాడు:

## <u>సందేశహరుల పై విశ్వాసం వల్ల చాలా గొప్ప ప్రయోజనాలు కలుగుతాయి. అందులో ఇవి కొన్ని :</u>

**1.** సందేశహరులపై విశ్వాసం వల్ల- తన దాసులపై అల్లాహ్ యొక్క కరుణాకటాక్షాల జ్ఞానం కలుగుతుంది, మరియు వారిపై ఉన్న శ్రద్ధ ఏమితో తెలుస్తుంది. మానవులకు అల్లాహ్ యొక్క మార్గము వైపు మార్గదర్శకత్వం చేయడానికి, మరియు ఆయనను ఆరధించే విధానమేమిటో విడమర్చి చెప్పడానికి (చేసి చూపించడానికి) సందేశహరులను పంపించాడు. ఏందుకనగా ఈ విషయాలన్నింటిని మానవ మేధస్సు తనంతట తాను గ్రహించలేదు.

**2.** ఇంత గొప్ప అనుగ్రహానికిగాను అల్లాహ్ సుబ్-హానహు వ తఆలా కు కృతజ్ఞతలు తెలపాలి

3. మనలో సందేశహరుల పట్ల ప్రేమ, గౌరవాలు ఉండాలి. వారి గౌరవానికి తగినవిధంగా వారిని ప్రస్తుతించాలి (పొగడాలి). ఎందుకంటే వీరంతా అల్లాహు తఆలా సందేశహరులు కనుక – వారు అల్లాహు తఆలా యొక్క ఆరాధన కొరకు, ఆయన సందేశాన్ని అందజేయడానికి, మరియు ఆయన దాసులకు హితబోధ చేయడానికి స్థిరంగా నిలబడ్డారు. తగిన కృషి చేసారు.

కొందరు తమ మూర్ఖత్వం వలన, అల్లాహ్ యొక్క సందేశహరులు మానవులు కారాదన్న పట్టుదలతో సందేశహరులను తిరస్కరించారు. కాని అల్లాహ్ వారి ఈ అపోహను దివ్య ఖుర్'ఆన్ లో ప్రస్తావించి దానిని ఈ విధంగా ఖండించాడు:

وَمَا مَنَعَ النَّاسَ أَنْ يُؤْمِنُوا إِذْ جَاءَهُمُ الْهُدَى إِلَّا أَنْ قَالُوا أَبَعَثَ اللهُ بَشَرًا رَسُولًا (٩٤) قُلْ لَوْ كَانَ فِي الأَرْضِ مَلَائِكَةٌ يَمْشُونَ مُطْمَئِنِّينَ لَنَزَّلْنَا عَلَيْهِمْ مِنَ السَّمَاءِ مَلَكًا رَسُولًا (٩٥) ﴾ [الإسراء.]

"ప్రజల దగ్గరకు (మా) హితబోధ వచ్చినపుడు దాన్ని విశ్వసించనీయకుండా వారిని ఒక్క విషయం తప్ప ఏదీ నిరోధించలేదు."దేవుడు మానవుడ్ని సందేశహరుడిగా పంపాడా? అన్న విషయమే వారిని నిరోధించింది. వారికిలాచెప్పు: "ఒకవేళ దైవదూతలు ప్రపంచంలో (మానవుల్లా జీవితం గడుపుతూ) ప్రశాంతంగా తిరగ్గలిగితే మేము వారి దగ్గరకు తప్పకుండా దైవదూతనే ప్రవక్తగా నియమించి పంపేవారం."

# 5. అంతిమ దినము పై విశ్వాసము

"అంతిమ దినము పై విశ్వాసము" అనగా అల్లాహ్ సుబ్-హానహు వ తఆలా తన గ్రంథములో మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తన ప్రవచనాల ద్వారా మరణానంతరం జరిగే సంఘటనల గురించి తెలిపిన విధంగా, సమాధి లోని పరీక్షలు (దైవ దూతలు ప్రశ్నించడం), సమాధిలోని శిక్షలు, మరియు సౌకర్యాలు, పునరుత్థానం, హష్ర్ మైదానంలో సమావేశ పరచ బడటం, కర్మల చిట్టాలు, లెక్కలు తీసుకోవడం, త్రాసు నెలకొల్ప బడటం, హౌజే కౌసర్ (కౌసర్ కొలను), నరకం పైనున్న వంతెన (అస్సిరాత్), షఫాఅత్ (సిఫారసు), స్వర్గ నరకాలు మరియు వాటిలో ప్రవేశించేవారి కొరకు అల్లాహు తఆలా సిద్ధపరిచి ఉంచిన సౌఖ్యాలు లేదా శిక్షలు, మరియు ప్రళయ ఘడియ సంభవానికి ముందు ప్రస్ఫుతమయ్యే చిన్న పెద్ద చిహ్నాలు, మొదలగు వాటన్నింటిని పటిష్ఠంగా విశ్వసించుట.

అంతిమ దినము అనగా "పునరుత్థానదినము". ఆ దినము తర్వాత మరిక ఏ దినమూ లేదు. ఆ దినమున అందరి లెక్కలు తీసుకోబడి, తమతమ కర్మలకు గాను ప్రతిఫలం (బహుమానం గానీ లేదా శిక్షగానీ పొందే దినం. స్వర్గవాసులు స్వర్గం లోని తమ అంతస్తుల్లో, నరకవాసులు నరకం లోని తమ స్థానాల్లో స్థిరపడే దినం.

అంతిమ దినము నందు విశ్వాసము లో మూడు అంశాలున్నాయి.

### 1. పునరుత్థానమును విశ్వసించుట:

పునరుద్ధానం అనగా చనిపోయిన తరువాత తిరిగి బ్రతికింప జేయబడుట అని అర్థం. రెండవసారి శంఖము ఊదబడినపుడు మృతులంతా (తమతమ సమాధులలోనుంచి లేచి) తమ ప్రభువైన అల్లాహ్ ఎదుట, సజీవంగా, నగ్న పాదాలతో కాళ్ళకు చెప్పులైనా లేకుండా, నగ్నదేహాలతో శరీరంపై ఎటువంటి ఆచ్ఛాదనైనా లేకుండా, సుంతీ చేయబడని శిశ్నాలతో తల్లి గర్భం నుంచి పుట్టినపుడు ఏ స్థితిలో నైతే ఉంటారో అదే స్థితిలో సమావేశ పరుచబడతారు. దివ్య ఖుర్ఆన్ లో అల్లాహ్ ఈ విధంగా ప్రవచిస్తున్నాడు:

مَا بَدَأْنَا أَوَّلَ خَلْقٍ نُعِيدُهُ وَعْدًا عَلَيْنَا إِنَّا كُنَّا فَاعِلِينَ (الأنبياء

"మొదట్లో మేము సృష్టి నిర్మాణాన్ని ఎలా ప్రారంభించామో అదే విధంగా దాన్ని తిరిగి కొత్తగా సృష్టిస్తాము. ఇదొక వాగ్దానం దీన్ని నెరవేర్చ వలసిన బాధ్యత మామీద ఉంది. మేమీ పని తప్పకుండా చేస్తాము." (సూరా అంబియా, 104).

పునరుద్ధానదినం ఆవిర్భవించడం అనేది తథ్యం (అదొక సత్యమైన విషయము). దివ్య ఖుర్ఆన్, ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి సూక్తుల ద్వారా, మరియు ముస్లిములందరి ఏకాభిప్రాయం ద్వారా ఏ విషయం నిరూపితమైనది. దివ్య ఖుర్ఆన్ లో అల్లాహ్ ఈ విధంగా ప్రవచిస్తున్నాడు:

﴿ ثُمَّ إِنَّكُمْ بَعْدَ ذَلِكَ لَمَيِّتُونَ (١٥) ثُمَّ إِنَّكُمْ يَوْمَ الْقِيَامَةِ تُبْعَثُونَ (١٦) ﴾.

[المؤمنون].

“చివరికి మీరు చనిపోవలసి ఉంటుంది. ఆ తర్వాత ప్రళయ దినాన నిస్సందేహంగా మీరు లేపబడతారు.” (సూరా మోమినూన్ – 15--16).

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధంగా పేర్కొన్నారు:

“పునరుత్థాన దినం నాడు, ప్రజలు నగ్నపాదాలతో (కాళ్ళకు చెప్పులైనా లెకుండా), నగ్న దేహాలతో, సుంతీ చేయబడని శిష్నాలతో (తల్లి గర్భం నుంచి పుట్టినపుడు ఏ స్థితిలో నైతే ఉంటారో, అదే స్థితిలో) లేపబడతారు.”

ఈ "అంతిమ దినము" లేదా "పునరుత్థాన దినము" యొక్క ఆవిర్భావము (ఒక సత్యమైన విషయము అనేదాని) పై ముస్లిముల ఏకాభిప్రాయము ఉన్నది.

అల్లాహు తఆలా సృష్ఠిని సృష్ఠించిన తరువాత దానికి ఒక అంతిమ దినము ఉండాలనేది హేతుబద్ధమైన విషయం. ఎందుకనగా ఆయన తన సందేశహరుల నోటిగుండా ప్రజలకు చేరవేసిన సందేశానికి వారు ఎంతవరకు కట్టుబడి ఉన్నారో దానికి అనుగుణంగా వారికి ప్రతిఫలం ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉంది.

దివ్య ఖుర్ అన్ లో అల్లాహ్ ఈ విధంగా ప్రవచిస్తున్నాడు:

﴿ (أَفَحَسِبْتُمْ أَنَّمَا خَلَقْنَاكُمْ عَبَثًا وَأَنَّكُمْ إِلَيْنَا لَا تُرْجَعُونَ (١١٥﴾ .[المؤمنون].

“మేము మిమ్మల్ని ఎలాంటి లక్ష్యం లేకుండా వృధాగా పుట్టించామని భావించారా? మీరు మా దగ్గరకు రావలసి ఉండదని భావించారా?” (సూరా మోమినూన్ – 115).

అల్లాహ్ తన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ను ఉద్దేశించి ఖుర్ ఆన్ లో ఇలా అంటున్నాడు:

إِنَّ الَّذِي فَرَضَ عَلَيْكَ الْقُرْآنَ لَرَادُّكَ إِلَى مَعَادٍ﴿ ٨٥﴾

"ప్రవక్తా నీపై దైవగ్రంథాన్ని అవతరింపజేసిన అల్లాహ్ నీ మొదటి స్థానానికి నిన్ను తప్పనిసరిగా చేరుస్తాడు." (సూరా ఖసస్ -85)

## 2. కర్మల విచారణ మరియు ప్రతిఫలము నందు విశ్వాసము:

దాసుడు తన కర్మలగురించి ప్రశ్నించబడతాడు, మరియు వాటికి అనుగుణంగా ప్రతిఫలం కూడా పొందుతాడు. ఈ విషయానికి నిరూపణగా దివ్యఖుర్ఆన్, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సూక్తులు మరియు ముస్లిముల ఏకాభిప్రాయము ద్వారా మనకు ఆధారాలు లభిస్తాయి.దివ్య ఖుర్ ఆన్ లో అల్లహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿إِنَّ إِلَيْنَا إِيَابَهُمْ (٢٥) ثُمَّ إِنَّ عَلَيْنَا حِسَابَهُمْ (٢٦] ﴾ .الغاشية.

"చివరికి వారు మా దగ్గరికే రావలసి ఉంది. వారిని విచారించి లెక్క తీసుకునే పని మా చేతిలోనే ఉంది." (సూరా అల్-ఘాషియా: 25-26)

దివ్య ఖుర్ఆన్ లో మరోచోట అల్లహ్ ఈ విధంగా అంటున్నాడు:

مَنْ جَاءَ بِالحَسَنَةِ فَلَهُ عَشْرُ أَمْثَالِهَا وَمَنْ جَاءَ بِالسَّيِّئَةِ فَلَا يُجْزَى إِلَّا مِثْلَهَا وَهُمْ لَا يُظْلَمُونَ (١٦٠) [.الأنعام.

"ఒక సత్కార్యము చేసిన వ్యక్తికి అల్లహ్ దగ్గర పది రెట్ల పుణ్యఫలం లభిస్తుంది. అయితే ఒక దుష్కార్యం చేసినవాడికి, ఆ ఒక్క పాపకార్యం యొక్క ఫలమే లభిస్తుంది. అక్కడ ఎవరికీ ఎలాంటి అన్యాయం జరుగదు."

దివ్య ఖుర్ఆన్ లో మరోచోట అల్లహ్ ఈ విధంగా అంటున్నాడు:

وَنَضَعُ المَوَازِينَ القِسْطَ لِيَوْمِ القِيَامَةِ فَلَا تُظْلَمُ نَفْسٌ شَيْئًا وَإِنْ كَانَ مِثْقَالَ حَبَّةٍ مِنْ خَرْدَلٍ أَتَيْنَا بِهَا وَكَفَى بِنَا

حَاسِبِين(٤٧) َالأنبياء

"ప్రళయదినాన మేము - ఖచ్చితంగా తూచే (తూకంలో ఎటువంటి హెచ్చుతగ్గులూ చూపని) త్రాసు ఏర్పాటు చేస్తాము. ఇక ఏ ఒక్కరికి ఎటువంటి అన్యాయము జరుగదు. ఎవరైనాసరే ఆవగింజంత కూడా ఏదైనా చేసి ఉంటే, దాన్ని మేము ముందుకు తెస్తాము. లెక్క చూడడానికి మేమే చాలు." (సూరా అల్-అంబియా - 47)

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలలో నుంచి ఉల్లేఖిస్తూ అబ్దుల్లాహ్ ఇబ్న్ ఉమర్ (రదియల్లాహు అన్హుమా) ఈ విధంగా అన్నారు: "నిశ్చయంగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధంగా అన్నారు - (తీర్పుదినం నాడు) అల్లాహ్ విశ్వాసిని (మోమిన్‌ను) తన దగ్గరకు తీసి, అతడిపై తన నీడను ప్రసరింపజేసి, అతడిని మిగతా అందరి నుంచి వేరుపరచి, “ఈ పాప కార్యం నువ్వు చేసావు కదా? - ఈ పాపకార్యం నీవల్ల జరిగింది కదా?” అంటూ ప్రశ్నిస్తూ ఉంటాడు; అతడు తాను చేసిన అన్ని పాపకార్యాలు ఒప్పుకుంటూ - "ఇక నేను పూర్తిగా నాశనం అయిపోయినట్లే" - అంటూ తలపోస్తాడు. అప్పుడు అల్లాహ్ అతనితో అంటాడు: "ఈ పాపాలన్నింటినీ, (ప్రాపంచిక జీవితంలో అందరి ఎదుటా) బహిర్గతం చేయకుండా దాచాము - ఈనాడు వాటన్నిటినీ నీకోసం క్షమిస్తున్నాను." తరువాత అతనికి అతని పుణ్యకార్యాల పుస్తకం ఇవ్వబడుతుంది. కానీ అవిశ్వాసులను, కపటులను మిగతా సృష్టితాలందరి ఎదురుగా నిలబెట్టి, అల్లాహ్ బిగ్గరగా ఈ విధంగా అంటాడు:"వీరే తమ ప్రభువుకు అబద్దాలు అంటగట్టిన వారు. జాగ్రత్త దౌర్జన్యకారులంతా అల్లాహ్ యొక్క శాపాన్ని చవిచూడవలసిన వారే"

అంతిమ దినము రోజున కర్మల లెక్క తీసుకుని వాటికి అనుగుణంగా ప్రతిఫలం ఇవ్వబడుతుందనే విషయంపై ముస్లిములందరి ఏకాభిప్రాయం ఉన్నది, మరియు అది హేతుబద్ధమైన విషయం.

## 3. <u>స్వర్గము మరియు నరకముల ఉనికి పై విశ్వసించుట</u>:

“స్వర్గము మరియు నరకముల ఉనికిని విశ్వసించుట” అనగా స్వర్గము మరియు నరకము అనేవి, సర్వ సృష్టి యొక్క చిట్టచివరి శాశ్వత నివాస స్థానము అని విశ్వసించుట.

## స్వర్గము:

అల్లాహ్ చేత సృష్టించబడిన సకల సౌకర్యాల, సకల సదుపాయాల నివాసము. దైవభీతి పరాయణులైన విశ్వాసుల కోసం, ఎవరైతే (ఒకే దైవాన్ని - అల్లాహ్ ను) విశ్వసించి, అల్లాహ్ ఏ విషయాలను విశ్వసించడం విధిగా చేసాడో - ఆ విషయాలను విశ్వసించారో, ఎవరైతే అల్లాహ్ మరియు ఆయన సందేశహరుడు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కు విధేయత చూపి, వారి ఆజ్ఞానువర్తనులుగా జీవితం గడిపారో, మరియు కేవలం అల్లాహ్ కోస్వమే ఇస్లాం ధర్మాన్ని ఆచరించి, ఆయన స&దేశహరుని అనుసరించారో వారి కొరకు అల్లాహు తఆలా స్వర్గాన్ని సిద్ధం చేసి ఉంచాడు.

స్వర్గంలోని సౌఖ్యాలు ఇంతవరకు ఏ కన్నూ చూసి ఉండనివి, ఏ చెవీ దానిని గురించి (సంపూర్ణంగా) విని ఉండలేనిది, ఏ మానవుని హృదయం యొక్క ఆలోచనా పరిధి లోనికి కూడా రానటువంటివి. అటువంటి స్వర్గంలో సుఖాలు అనంతం, సౌకర్యాలు అనేకం.

దివ్య ఖుర్ ఆన్ లో అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

[إِنَّ الَّذِينَ آَمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ أُولَئِكَ هُمْ خَيْرُ الْبَرِيَّةِ (7) جَزَاؤُهُمْ عِنْدَ رَبِّهِمْ جَنَّاتُ عَدْنٍ تَجْرِي مِنْ تَحْتِهَا

الْأَنْهَارُ خَالِدِينَ فِيهَا أَبَدًا رَضِيَ اللهُ عَنْهُمْ وَرَضُوا عَنْهُ ذَلِكَ لِمَنْ خَشِيَ رَبَّهُ (8)] البيِّنة

"సత్యాన్ని విశ్వసించి సదాచార సంపన్నులైనవారు యవత్తు సృష్టిరాసుల్లో అత్యంత ఉత్కృష్ట జీవులు. వారి ప్రతిఫలం వారి ప్రభువు వద్ద ఉంది. (అదే) చల్లటి సెలయేరులు ప్రవహించే శాశ్వత స్వర్గవనాలు. వారక్కడ కలకాలం హాయిగా ఉంటారు. అల్లాహ్ వారిపట్ల ప్రసన్నుడు అవుతాడు, వారు అల్లాహ్ పట్ల సంతోషిస్తారు. ఇదీ అల్లాహ్ కు భయపడే వారికి లభించే గొప్ప సుకృతఫలం." (సూరా అల్-బయ్యిన 7-8).

దివ్య ఖుర్ ఆన్ లో మరోచోట అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

فَلَا تَعْلَمُ نَفْسٌ مَا أُخْفِيَ لَهُمْ مِنْ قُرَّةِ أَعْيُنٍ جَزَاءً بِمَا كَانُوا يَعْمَلُونَ (١٧)

"వారు చేసుకున్న సత్కర్మలకు ప్రతిఫలంగా వారి కళ్ళను చల్లబరిచే అపూర్వ సామాగ్రి వారికోసం దాచబడి ఉంది. దాన్ని గురించి ఏ మనిషికీ తెలియదు. (అది ఊహాతీతమైన అద్భుత మహా భాగ్యం) (సూరా సజ్దా - 17).

## నరకము:

చిత్రహింసలకు అలవాలమైన, అత్యంత కఠినమైన, ఊహాతీతమైన శిక్షల నిలయము. అల్లాహ్ ను విశ్వసించని, మరియు అల్లాహ్ చేత పంపబడిన సందేశహరులను నిరాకరించిన అవిశ్వాసుల కొరకు, మరియు దౌర్జన్యకారుల కొరకు అల్లహు తఆలా సిద్ధపరచి ఉంచాడు. దివ్య ఖుర్ ఆన్ లో అల్లాహ్ ఇలా అంటున్నాదు:

﴿ ‹وَاتَّقُوا النَّارَ الَّتِي أُعِدَّتْ لِلْكَافِرِينَ (١٣١)﴾ .[آل عمران].

"అవిశ్వాసుల కొరకు తయారు చెయ్యబడిన ఆ అగ్ని నుండి మిమ్మల్ని మీరు కాపాడుకొండి." (సూరా ఆలి ఇమ్రాన్ - 131).

దివ్య ఖుర్ఆన్ లో మరొక చోట అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

﴿إِنَّا أَعْتَدْنَا لِلظَّالِمِينَ نَارًا أَحَاطَ بِهِمْ سُرَادِقُهَا وَإِنْ يَسْتَغِيثُوا يُغَاثُوا بِمَاءٍ كَالْمُهْلِ يَشْوِي الْوُجُوهَ بِئْسَ الشَّرَابُ وَسَاءَتْ مُرْتَفَقًا] .الكهف (٢٩ ﴾

"సత్యాన్ని తిరస్కరించే దుర్మార్గులకోసం మేము నరకాగ్నిని సిద్ధపరచి ఉంచాము. భయంకరమైన దాని జ్వాలలు వారిని చుట్టుముట్టి వారి ముఖాలను దహించివేస్తాయి. వారక్కడ త్రాగడానికి నీళ్ళు అడిగినపుడల్లా సలసలకాగే చమురుతెట్టు లాంటి నీటితో వారికి ఆతిధ్యం ఇవ్వబడుతుంది. అది వారి ముఖాలను తీవ్రంగా మాడ్చివేస్తుంది. అత్యంత హేయమైన నీరది. మహా చెడ్డ విశ్రాంతి స్థలమది." (సూరా అల్-కహఫ్ 29)

దివ్య ఖుర్ఆన్ లో మరొక చోట అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

إِنَّ اللهَ لَعَنَ الكَافِرِينَ وَأَعَدَّ لَهُمْ سَعِيرًا (٦٤) خَالِدِينَ فِيهَا أَبَدًا لَا يَجِدُونَ وَلِيًّا وَلَا نَصِيرًا (٦٥) يَوْمَ .[ تُقَلَّبُ وُجُوهُهُمْ فِي النَّارِ يَقُولُونَ يَا لَيْتَنَا أَطَعْنَا اللهَ وَأَطَعْنَا الرَّسُولَا ٦٦ (الأحزاب.)

"నిశ్చయంగా సత్య తిరస్కారుల్ని అల్లాహ్ శపించాడన్నది నిజం. ఆయన వారికొరకు భగభగమండే నరకాగ్నిని సిద్ధపరచి ఉంచాడు.అందులో వారు శాశ్వతంగా పడిఉంటారు. వారికి ఎలంటి సహాయం రక్షణ లభించవు. ఆ రోజు వారి ముఖాలను వెనక్కి తిప్పివేసి అగ్నిలో వేయడం జరుగుతుంది. అప్పడు వారు (తీవ్రంగా పాశ్చాత్తాప పడుతూ) "అయ్యయ్యో, మనం దేవునికీ దైవ ప్రవక్తకూ విధేయులై ఉంటే ఎంత బాగుండేదీ." అనంటారు." (సూరా అల్-అహ్జాబ్ - 64 - 66)

## <u>అంతిమదినం పై విశ్వాసం వల్ల చాలా గొప్ప ప్రయోజనాలు కలుగుతాయి – వాటిలో ఇవి కొన్ని:</u>

1. తీర్పు దినం నాడు తప్పనిసరిగ అల్లాహ్ వద్ద ప్రతిఫలం లభిస్తుంది అనే విషయం పుణ్య కార్యాలు చేయడం వైపుకు, అల్లహ్ మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కు విధేయులై ఉండడానికి విశ్వాసికి దోహదపడుతుంది.

2. తీర్పుదినం నాటి (ప్రళయదినం నాటి) అతి భయంకరమైన శిక్షలు, వాటి ఊహ వల్ల కలిగే భయం - విశ్వాసిని చెడు కార్యాల వైపు మళ్ళడం, లేదా చెడు కార్యాలు చెయ్యడం, చెడు కార్యాలు చేయడంలో సుఖం లేదా సంతోషం కలుగుతుంది అనే భావన నుంచి దూరంగా ఉంచుతుంది.

3. ప్రాపంచిక సుఖాలకు సంబంధించిన కొన్ని విషయాలు లభ్యం కాక పోయినా - అల్లాహ్ పై సంపూర్ణ విశ్వాసంతో తాను చేసిన పుణ్యకార్యాల వల్ల అల్లాహ్ తీర్పుదినం నాడు ప్రసాదించే వరాలపై విశ్వాసికి సంపూర్ణమైన నమ్మకంతో కూడిన ఆశ ఏర్పడుతుంది.

## పునరుజ్జీవనం గురించి అవిశ్వాసుల తిరస్కార వైఖరి యొక్క ఖండన(ఆధారాలతో):

మరణం తర్వాత పునరుజ్జీవనం చేయబడే (తీర్పుదినంనాడు తిరిగి బ్రతికించబడే) విషయాన్ని అవిశ్వాసులు చాలా తీవ్రంగా వ్యతిరేకించారు. వారి ఉద్దేశ్యంలో మరణించిన తర్వాత తిరిగి బ్రతికించబడటం అనేది అసంభవమైన విషయం. కాని వారి ఈ విశ్వాసముదైవిక చట్టాలు, అనుభవం, మరియు మేధస్సు (వివేకము) ద్వారా తప్పని నిరూపించవచ్చు.

### షరియత్ ద్వారా నిరూపణ:

దివ్య ఖుర్ఆన్లో అల్లహ్ ఈ విధంగా అంటున్నాడు:

زَعَمَ الَّذِينَ كَفَرُوا أَنْ لَنْ يُبْعَثُوا قُلْ بَلَى وَرَبِّي لَتُبْعَثُنَّ ثُمَّ لَتُنَبَّؤُنَّ بِمَا عَمِلْتُمْ وَذَلِكَ عَلَى اللهِ يَسِيرٌ (٧)﴾

"ఈ సాత్య తిరస్కారులు తాము చనిపోయిన తరువాత తిరిగి బ్రతికించబడటమనేది జరుగనే జరుగదని వాదిస్తున్నారు. వారికిలా చెప్పు: "నా ప్రభువు సాక్షి, మీరు తప్పకుండా బ్రతికించి లేపబడతారు. అప్పుడు మీకు (ప్రపంచంలో) మీరు ఏఏ పనులు చేశారో తెలియజేయబడుతుంది. ఇలా చేయడం అల్లహ్ కు చాలా తేలిక." (సూరా అత్-తగాబూన్ 7).

అంతే కాకుండా (అల్లాహ్ అవతరింపజేసిన) ఆకాశగ్రంథాలన్నీ ఇదే విషయాన్ని ఏకగ్రీవంగా ధృవీకరిస్తున్నాయి.

### అనుభవం ద్వారా నిరూపణ:

అల్లాహు తఆలా తన దాసులకు మరణించిన వారిని ఈ లోకంలోనే తిరిగి బ్రతికించి చూపాడు. దివ్య ఖుర్ఆన్‌లో సూరా బఖరా (గోవు) లో అటువంటి ఐదు ఉదాహరణలు ఉన్నాయి.

### మొదటి ఉదాహరణ:

ఇది ప్రవక్త మూసా అలైహిస్సలాం జాతికి చెందిన ఉదాహరణ. ఆ జాతివారు మూసా అలైహిస్సలాంతో ఇలా అన్నారు "అల్లాహ్ ను మేము మా ఎదురుగా చూసేంత వరకు మేము నిన్ను అస్సలు విశ్వసించము." అప్పుడు అల్లాహ్ వారికి మరణాన్నిచ్చి తిరిగి వారిని జీవింపజేశాడు. దివ్య ఖుర్ఆన్‌లో ఇదే విషయాన్ని గురించి ఇస్రాయీలు సంతతి వారిని ఉద్దేశించి ఇలా అంటున్నాడు:

وَإِذْ قُلْتُمْ يَا مُوسَى لَنْ نُؤْمِنَ لَكَ حَتَّى نَرَى اللهَ جَهْرَةً فَأَخَذَتْكُمُ الصَّاعِقَةُ وَأَنْتُمْ تَنْظُرُونَ (٥٥) ثُمَّ بَعَثْنَاكُمْ مِنْ بَعْدِ مَوْتِكُمْ لَعَلَّكُمْ تَشْكُرُونَ (٥٦).

"మీరు మూసాతో "మేము మా కళ్ళతో అల్లాహ్ ను ప్రత్యక్షంగా చూడనంత వరకు నీ మాటలు నమ్మం." అన్నారు. అప్పుడు మీరు చూస్తుండగానే ఓ భయంకరమైన పిడుగు మీ పై వచ్చి పడింది. దాంతో మీరు మృత్యువాత పడ్డారు. అయితే మేము చేసిన మేలుకు మాపట్ల కృతజ్ఞులై ఉంటారని మిమ్మల్ని మళ్ళీ బ్రతికించాము." (సూరా బఖరా: 55 -56)

## రెండవ ఉదాహరణ:

హత్య గావింపబడిన ఒక వ్యక్తి విషయంలో ఇస్రాయీలు సంతతి వారు తమలోతాము ఘర్షణ పడుతుండగా అల్లాహ్ ఆ హత్య గావింపబడిన వ్యక్తిని తిరిగి జీవింపజేసినాడు. దివ్య ఖుర్ఆన్ లో అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

وَإِذْ قَتَلْتُمْ نَفْسًا فَادَّارَأْتُمْ فِيهَا وَاللهُ مُخْرِجٌ مَا كُنْتُمْ تَكْتُمُونَ (٧٢) فَقُلْنَا اضْرِبُوهُ بِبَعْضِهَا كَذَلِكَ يُحْيِي اللهُ الْمَوْتَى وَيُرِيكُمْ آيَاتِهِ لَعَلَّكُمْ تَعْقِلُونَ (٧٣] .البقرة

"మీకీ సంఘటన కూడా గుర్తుండి ఉంటుంది: మీరొక వ్యక్తిని చంపి ఆ విషయంలో పరస్పరం పోట్లాడుకుంటూ హత్యా నిందను ఒకరి మీద మరొకరు రుద్దడానికి ప్రయత్నించారు. కానీ మీరు దాచుతున్న విషయాన్ని అల్లాహ్ బట్టబయలు చేయదలిచాడు. ఆవు మృత కళేబరం లోని కొంత భాగంతో హతుని భౌతిక కాయంపై చరచండని మేము ఆజ్ఞాపించాము. మేము ఆ సందర్భంలో "ఈ విధంగా అల్లాహ్ మృతులను (పునరుత్థాన దినాన) తిరిగి బ్రతికిస్తాడు. మీరు ఆ విషయాన్ని అర్థం చేసుకోవడానికి ఆయన తన మహిమలను ఇలా చూపిస్తాడు." అన్నాము వారితో. (సూరా బఖరా: 72-73)

## మూడవ ఉదాహరణ:

మృత్యుభయంతో వేల సంఖ్యలో తమ ఇళ్ళనుండి బయటపడి పారిపోవడానికి ప్రయత్నించిన వారిని మృత్యువాత పడేలా చేసి - తిరిగి వారిని బ్రతికించాడు అల్లాహ్. ఖుర్ఆన్ లో అల్లాహ్ ఇలా అంటున్నాడు:

أَلَمْ تَرَ إِلَى الَّذِينَ خَرَجُوا مِنْ دِيَارِهِمْ وَهُمْ أُلُوفٌ حَذَرَ الْمَوْتِ فَقَالَ لَهُمُ اللهُ مُوتُوا ثُمَّ أَحْيَاهُمْ إِنَّ اللهَ لَذُو فَضْلٍ عَلَى النَّاسِ وَلَكِنَّ أَكْثَرَ النَّاسِ لَا يَشْكُرُونَ (٢٤٣] .﴾ (البقرة

"(ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) కేవలం చావుకు భయపడి తమ ఇళ్ళనుండి పారిపోయిన వేలాది మంది జనాన్ని నీవు చూడలేదా? అల్లాహ్ వారిని చావమని ఆదేశించాడు. ఆ తరువాత మళ్ళీ వారిని బ్రతికించాడుకూడా. నిస్సందేహంగా అల్లాహ్ మానవుల పట్ల ఎంతో దయామయుడు. కానీ చాలామంది ఆయనకు కృతజ్ఞత చూపరు" (సూరా బఖరా: 243).

## నాలుగవ ఉదాహరణ:

ఇది - మృత్యువాత పడిన ఒక ఊరి గుండా వెళ్తూ "చనిపోయిన వారిని అల్లాహ్ ఎలా బ్రతికించగలడు?" అని తలపోసిన వ్యక్తి వృత్తాంతము. అల్లాహ్ అతనిని మృత్యువు పాల్జేసి, ఆ స్థితిలో నిర్జీవంగా వంద సంవత్సరాలు ఉండేలా చేసి ఆ తరువాత అతణ్ణి తిరిగి బ్రతికించాడు. దివ్య ఖుర్ఆన్ లో అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

أَوْ كَالَّذِي مَرَّ عَلَى قَرْيَةٍ وَهِيَ خَاوِيَةٌ عَلَى عُرُوشِهَا قَالَ أَنَّى يُحْيِي هَذِهِ اللهُ بَعْدَ مَوْتِهَا فَأَمَاتَهُ اللهُ مِئَةَ عَامٍ ثُمَّ بَعَثَهُ قَالَ كَمْ لَبِثْتَ قَالَ لَبِثْتُ يَوْمًا أَوْ بَعْضَ يَوْمٍ قَالَ بَلْ لَبِثْتَ مِئَةَ عَامٍ فَانْظُرْ إِلَى طَعَامِكَ وَشَرَابِكَ لَمْ يَتَسَنَّهْ وَانْظُرْ إِلَى حِمَارِكَ وَلِنَجْعَلَكَ آيَةً لِلنَّاسِ وَانْظُرْ إِلَى العِظَامِ كَيْفَ نُنْشِزُهَا ثُمَّ نَكْسُوهَا لَحْمًا فَلَمَّا تَبَيَّنَ لَهُ قَالَ أَعْلَمُ أَنَّ اللهَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيرٌ (٢٥٩).

"సరే ఒక వ్యక్తి ఉదంతం గురించి ఆలోచించావా? అతడు ఒక గ్రామం మీదుగా ప్రయాణం చేయసాగాడు. ఆ గ్రామం ఇండ్ల కప్పులు కూలిపోయి సర్వనాశనమయి ఉంది. అతను (సంభ్రమాశ్చర్యాలతో చూస్తూ) "చచ్చిపోయిన ఈ ఊరి జనాన్ని అల్లాహ్ మళ్ళీ ఎలా బ్రతికిస్తాడో!" అనుకున్నాడు (తనలోతాను). అప్పుడు అల్లాహ్ (వెంటనే) అతని ప్రాణం తీశాడు. ఆ విధంగా అతను (నిర్జీవ స్థితిలో) వందేళ్ళపాటు పడివున్నాడు. ఆ తరువాత అల్లాహ్ అతనికి మళ్ళీ ప్రాణం పోసి లేపాడు. అప్పడనితో "నీవీ స్థితిలో ఎంతకాలం ఉన్నావో చెప్పగలవా?" అని అడిగాడు. దానికా వ్యక్తి "ఒక రోజో లేక అంతకంటే తక్కువ కాలమో ఉన్నాననుకుంటాను" అని అన్నాడు. అప్పుడు అల్లాహ్ ఇలా చెప్పాడు "కాదు నీవు వందేళ్ళు (ఇలా) ఉన్నావు. సరే నీవు వెంట తెచ్చుకున్న అన్నపానీయాలవైపు చూడు. (ఇన్నేళ్ళు గడిచినా) అవి ఎంతమాత్రం చెడిపోలేదు. నీ గాడిద వైపు కూడా ఒకసారి చూడు (దాని ఎముకలు సయితం ఎలా జీర్ణమయి పోయాయో). మేము నీ ఉదంతం ద్వారా ప్రజలకు గుణపాటం గరపడానికే ఇలా చేశాము. ఈ ఎముకలగూడు సరిచేసి దానిపై తిరిగి మాంసం సృష్టించి ఎలా లేపుతామో చూడు." ఈ విధంగా అతను యదార్థం కళ్ళారా చూసి "అల్లాహ్ ప్రతి పనీ చేయగల సమర్థుడు, సర్వశక్తిమంతుడనీ నాకు తెలుసు" అన్నాడు." (సూరా బఖరా: 259)

## ఐదవ ఉదాహరణ:

ఇది - చనిపోయిన వారిని అల్లాహ్ తిరిగి ఏ విధంగా బ్రతికిస్తాడో చూడదలచి - ఇబ్రాహీం అలైహిస్సలాం ఆ వైనం తనకు చూపమని అల్లాహ్ నే కోరిన ఉదంతం. ఈ విషయానికి సంబంధించి సూరా బఖరా లోని ఈ వాక్యాలను గమనించండి:

]وَإِذْ قَالَ إِبْرَاهِيمُ رَبِّ أَرِنِي كَيْفَ تُحْيِي المَوْتَى قَالَ أَوَلَمْ تُؤْمِنْ قَالَ بَلَى وَلَكِنْ لِيَطْمَئِنَّ قَلْبِي قَالَ فَخُذْ أَرْبَعَةً مِنَ الطَّيْرِ فَصُرْهُنَّ إِلَيْكَ ثُمَّ اجْعَلْ عَلَى كُلِّ جَبَلٍ مِنْهُنَّ جُزْءًا ثُمَّ ادْعُهُنَّ يَأْتِينَكَ سَعْيًا وَاعْلَمْ أَنَّ اللهَ عَزِيزٌ حَكِيمٌ﴾ [البقرة:٢٦٠]

“మరో సంఘటన: అప్పుడు ఇబ్రహీం "ప్రభూ! నీవు మృతుల్ని ఎలా బ్రతికిస్తావో ఒకసారి నాకు చూపు" అన్నాడు. దానికి అల్లాహ్ "నీకు (మామీద) నమ్మకం (విశ్వాసం) లేదా?" అని అడిగాడు. "ఎందుకు లేదు - ఉంది. కాని నా మనోతృప్తి కోసం అడుగుతున్నాను" అన్నాడు ఇబ్రాహీం. "అయితే నాలుగు పక్షుల్ని తీసుకో. వాటిని (పోషించి) మచ్చిక చేసుకో. తరువాత (వాటిని కోసి) వాటి భాగాలు ఒక్కోదాన్ని ఒక్కో కొండపై ఉంచి వాటిని పిలువు. వెంటనే అవి ఎగిరి నీ దగ్గరకు వచ్చేస్తాయి. (ఈ సందర్భంగా) అల్లాహ్ సర్వశక్తిమంతుడు, అత్యంత వివేచనాపరుడన్న విషయం బాగా గుర్తుంచుకో" అన్నాడు అల్లాహ్." (సూరా బఖరా: 260)

ఇవన్నీ అనుభవానికి సంబంధించిన ఉదాహరణలు - వాస్తవంగా జరిగిన సంఘటనలు, కనుక వీటివల్ల - (ప్రళయదినం నాడు) మృతులు తిరిగి జీవింపజేయబడడం సాధ్యమే అనే విషయం ప్రస్ఫుటమౌతుంది.
అంతేకాక ప్రవక్త ఈసా అలైహిస్సలాం చేసి చూపించిన అద్భుతాలలో - అల్లహ్ యొక్క ఆజ్ఞతో చనిపోయిన వారిని, పూడ్చిపెట్టబడిన వారిని కూడా వారి సమాధులనుంచి బయటకు తీసి బ్రతికించిన ఉదంతాలున్నాయి.
ఇక మానవ మేధస్సు (బుద్ధి, జ్ఞానము) కు సంబంధించి - మరణం తరువాత తిరిగి జీవింపజేయబడటం సాధ్యమే అనే విషయం రెండు (2) విషయాల ద్వారా అర్థం చేసుకొనవచ్చును. అవి:

1. ఆది నుంచి (అంటే అసలేమీ లేని స్థితి నుంచి) - ఈ భూమినీ, ఆకాశాన్ని, భూమిలోపల నిక్షిప్తమై ఉన్నవాటిని, ఆకాశంలో విస్తరించి ఉన్నవాటన్నింటినీ, మరియూ భూమి కీ - ఆకాశానికీ మధ్య ఆవరించి ఉన్న ప్రతి దానిని, సృష్టించింది అల్లాహ్ యే. అయినపుడు, అటువంటి సృష్టికర్తకు - తన సృష్టిలోనే ఒక భాగమైన మానవుడిని, అతడు చనిపోతే ప్రళయదినం నాడు తిరిగి బ్రతికించడం - అసాధ్యమైన పని ఎలా కాగలదు? దివ్య ఖుర్ఆన్ లో అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

وَهُوَ الَّذِي يَبْدَأُ الخَلْقَ ثُمَّ يُعِيدُهُ وَهُوَ أَهْوَنُ عَلَيْهِ وَلَهُ المَثَلُ الأَعْلَى فِي السَّمَاوَاتِ وَالأَرْضِ وَهُوَ [الرُّوم العَزِيزُ الحَكِيمُ (٢٧)

"ఆయనే సృష్టి నిర్మాణాన్ని ప్రారంభిస్తున్నాడు. తిరిగి ఆయనే ఆ సృష్టితాలను పునరుత్పత్తి చేస్తున్నాడు. ఈ పని చేయడం ఆయనకు చాలా తేలిక. భూమ్యాకాశాల్లో ఆయన ఔన్నత్యం అద్వితీయమైనది. ఆయన మహా శక్తిమంతుడు, ఎంతో వివేకవంతుడు. (సూరా రోమ్-27)

2. రెండవ విషయం: వర్షాభావ పరిస్థితుల్లో - ముండుటెండలకు - ముచ్చుకు ఒక్క పచ్చని మొక్కైనా కానరాకుండా భూమి బీటలువారి, నిర్జీవమైపోతుంది. అల్లాహ్ అటువంటి భూమిపై వర్షాన్ని కురిపించి దానిలో జీవాన్ని పోస్తాడు. దాంతో అది తిరిగి పచ్చని మొక్కలతో - కళకళ లాడుతుంది. నిర్జీవమైన భూమిని జీవింపజేసి పచ్చదనంతో కళకళ లాడేలా చేయగలిగిన ఆ సృష్టికర్తకు చనిపోయిన వారిని తిరిగి బ్రతికించే శక్తి సామర్థ్యాలు ఉన్నాయి. దివ్య ఖుర్ఆన్ లో అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

وَمِنْ آيَاتِهِ أَنَّكَ تَرَى الأَرْضَ خَاشِعَةً فَإِذَا أَنْزَلْنَا عَلَيْهَا المَاءَ اهْتَزَّتْ وَرَبَتْ إِنَّ الَّذِي أَحْيَاهَا لَمُحْيِي الْمَوْتَى إِنَّهُ عَلَى كُلِّ شَيْءٍ قَدِيرٌ (٣٩) [فصّلت]

“భూమి నిర్జీవంగా పడిఉండడం నీకు కనిపిస్తుంది. అయితే మేము అ తరువాత వర్షం కురిపించగానే అది ఒక్కసారిగా (వృక్షజాతిని తీసుకుని) పైకి ఉబికి వస్తుంది. ఇది కూడా అల్లాహ్ సూచనే. మృతభూమికి జీవంపోసి లేపేవాడు మృతమానవుల్ని కూడ బ్రతికించి లేపగలడు. నిస్సందేహంగా ఆయనకు అణువణువుపై అధికారం ఉంది" (సూరా ఫుస్సిలత్-39)

**<u>సమాధి పరీక్షలు, సమాధిలోని శిక్షలు మరియు సౌఖ్యాలు – మరియు వాటిని తిరస్కరించేవారి ఖండన:</u>** ప్రళయదినం పై విశ్వాసము లో మనిషి మరణించిన తరువాత నుండి ప్రళయదినము అవతరింపజేయబడేవరకు జరిగే విషయాలన్నిటినీ విశ్వసించవలెను. ఉదాహరణకు: సమాధి పరీక్షలు (ఫిత్న-ఏ-ఖబర్) ను విశ్వసించుట,

**<u>సమాధి పరీక్షలు (ఫిత్న-ఎ-ఖబర్):</u>** సమాధి పరీక్షలు అనగా మరణించిన వ్యక్తిని ఖననం చేసిన తరువార, అతనిని అతని ప్రభువు గురించి, అతని ధర్మాన్ని గురించి మరియు అతని ప్రవక్త గురించి ప్రశ్నించడం జరుగుతుంది. అల్లాహు తఆలా విశ్వాసులను స్థిరమైన మాటపై పటిష్ఠంగా ఉంచుతాడు. ఆ విశ్వాసి "నా ప్రభువు అల్లాహ్" అని, “నా ధర్మం ఇస్లాం" అని, “నా ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)" అని జవాబు చెపుతాడు. దుర్మార్గులను, దౌర్జన్యపరులను అల్లాహ్ భ్రష్టుపట్టిస్తాడు. అవిశ్వాసి "అయ్యో నాకు తెలీదు" అని, కపటవిశ్వాసి (మునాఫిఖ్), మరియు (ఇస్లాం, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరియు అల్లాహ్ ల విషయంలో) సంకోచ, సందేహాలో ఉన్నవారు"నాకు తెలియదు - నాకు తెలియదు - ప్రజలు ఈ విషయాలను గురించి అనుకుంటూ ఉండగా విని అవే మాటల్ని నేను కూడా అంటూ ఉండే వాడిని." అని జావాబిస్తారు.

## <u>సమాధి శిక్షలు మరియు అనుగ్రహాలు (సౌఖ్యాలు):</u>

**<u>శిక్షలు:</u>** సమాధిలో శిక్షలు దౌర్జన్యపరులైన అవిశ్వాసులకు, కపట విశ్వాసులకు విధించ బడతాయి. దివ్య ఖుర్ఆన్ లో అల్లాహ్ ఇలా అంటున్నాడు:

وَلَوْ تَرَى إِذِ الظَّالِمُونَ فِي غَمَرَاتِ المَوْتِ وَالمَلَائِكَةُ بَاسِطُو أَيْدِيهِمْ أَخْرِجُوا أَنْفُسَكُمُ اليَوْمَتُجْزَوْنَ عَذَابَ الهُونِ بِمَا كُنْتُمْ تَقُولُونَ عَلَى اللهِ غَيْرَ الحَقِّ وَكُنْتُمْ عَنْ آيَاتِهِ تَسْتَكْبِرُونَ (٩٣). الأنعام

“.....ఈ దుర్మార్గులు మరణావస్థలో ఎంత తల్లడిల్లి పోతారో నీవు చూస్తే బాగుండు. అప్పుడు దైవ దూతలు చేతులు ముందుకు చాపుతూ ఇలా అంటారు: "తీయండిక మీ ప్రాణాలు బయటికి. మీరు దేవుని మీద అసత్య విషయాలు మోపి అన్యాయంగా కారు కూతలు కూశారు. తలబిరుసుతనంతో ఆయన సూక్తులపై కువిమర్శలు చేస్తుండేవారు. అందుకు ఈరోజు మీరు అత్యంత అవమానకరమైన యాతన చవిచూడండి." (సూరా అల్-అన్ఆమ్ - 93).
మరియు దివ్య ఖుర్ఆన్‌లో అల్లాహ్ ఫిర్‌ఔన్ కుటుంబం వారిని గురించి తెలియజేస్తూ ఇలా అంటున్నాడు:

النَّارُ يُعْرَضُونَ عَلَيْهَا غُدُوًّا وَعَشِيًّا وَيَوْمَ تَقُومُ السَّاعَةُ أَدْخِلُوا آلَ فِرْعَوْنَ أَشَدَّ العَذَابِ(٤٦غافر.]

(“.....ఫిర్‌ఔన్ అనుయాయులే ఘోర విపత్తులో చిక్కుకొని సర్వ నాశనమయ్యారు. (ఆనాటి నుండి)") " ....... వారిని ప్రతి రోజు ఉదయం, సాయంత్రం నరకాగ్ని ముందు ప్రవేశపెట్టడం జరుగుతున్నది. ప్రళయదినం వచ్చినపుడు "ఫిర్‌ఔన్ అనుయాయుల్ని తీవ్రమైన (నరక) యాతనల్లో ప్రవేశింపజేయండి" అని ఆజ్ఞ అవుతుంది." (సూరా ఘాఫిర్ (సూరా మోమిన్ అనికూడా పేరు) – 46).
సహీ ముస్లిం లోని ఒక హదీసులో ఇలా అన్నారు: "మీరు సమాధి శిక్షలనుండి రక్షించమని అల్లాహ్ శరణుకోరండి."

**<u>అనుగ్రహాలు (సౌఖ్యాలు):</u>** అదే విధంగా, సమాధిలో అనుగ్రహించబడే సౌకర్యాలు సత్యసంధులైన (సాదిఖీన్ లైన) మోమిన్ (విశ్వాసు) లకు ప్రసాదించబడతాయి. దివ్య ఖుర్ఆన్‌లో అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

إِنَّ الَّذِينَ قَالُوا رَبُّنَا اللهُ ثُمَّ اسْتَقَامُوا تَتَنَزَّلُ عَلَيْهِمُ المَلَائِكَةُ أَلَّا تَخَافُوا وَلَا تَحْزَنُوا وَأَبْشِرُوا بِالجَنَّةِ الَّتِي كُنْتُمْ

تُوعَدُونَ(٣٠)]. فصِّلت

"ఎవరు తమ ప్రభువు అల్లాహ్‌యే అని పలికి, ఆమాట మీదనే స్థిరంగా ఉండినారో వారి (సహాయం)కోసం దైవదూతలు తప్పకుండా అవతరించి, వారికి ఇలా ధైర్యం చెబుతారు: "భయపడకండి, విచారించకండి. స్వర్గప్రవేశం గురించి మీకు చేసిన వాగ్దానం గుర్తుచేసుకొని ఆనందించండి." (సూరా ఫుస్సిలత్ - 30)
ముస్నద్ అహ్మద్ మరియు సునన్ అబూదావూద్ హదీసు పుస్తకాలలో ఒక హదీసులో బరా ఇబ్నె ఆజిబ్(రదియల్లాహుఅన్హు) ఇలా ఉల్లేఖిస్తున్నారు: "ప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లం మోమిన్ గురించి ఇలా ప్రవచించినారు. తన సమాధిలో అల్లాహ్ దాసుడైన మోమిన్ దైవదూతల (మున్కిర్ మరియు నకీర్ ల) ప్రశ్నలకు సరియైన సమాధానాలు చెప్పినపుడు ఆకాశం నుంచి ఒక స్వరం వినపడుతుంది- "నా దాసుడు సత్యం పలికాడు. అతనికోసం స్వర్గలోకపు పడకను పరచండి, అతనికి స్వర్గలోకపు వస్త్రాలను తొడగండి, అతని కొరకు స్వర్గలోకం వైపునకు తలుపును తెరవండి." తరువాత ప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లం అన్నారు "ఆ తరువాత స్వర్గ లోకపు అతి స్వచ్ఛమైన గాలులు, ఆహ్లాదకరమైన, పరిమళభరితమైన స్వర్గలోకపు సువాసనలు అతనిని చేరతాయి. అతని కోసం కనుచూపు ప్రసరించినంత మేర అతని సమాధి విశాలవంతం చేయబడుతుంది" (ముస్నద్ అహ్మద్ మరియు సునన్ అబూదావూద్ హదీసు గ్రంథాలు).

## 6. అల్- ఖద్ర్ (పూర్వనిర్దిష్టం లేక విధివ్రాత) ను విశ్వసించుట

"అల్ ఖద్ర్" పై విశ్వాసము అంటే, (పూర్వ నిర్దిష్టము లేక విధివ్రాత పై విశ్వాసము అంటే), అల్లాహ్ యే అన్నింటి యొక్క సృష్టికర్త, ప్రభువు, పోషణకర్త, యజమాని అనీ, సృష్టిరాశులన్నింటి యొక్క విధివ్రాతలన్నియూ, అనగా వాటి మంచి, చెడూ, తీపి, చేదు, కరకుదనం, మృదుత్వం ఆయనే వ్రాశాడని, సన్మార్గము, వక్రమార్గములను, సాఫల్యము, వైఫల్యములను, అదృష్ట దురదృష్టాలను ఆయనే సృష్టించినాడని, మరణాన్ని సృష్టించిందీ, ప్రతి ప్రాణియొక్క మృత్యు సమయాన్ని నిర్దేశించేదీ ఆయనే అని, ప్రతి ప్రాణి యొక్క జీవనాధారం, మరియు అన్ని రకాల ఉపాధి అల్లాహు తఆలా చేతిలోనే ఉంది అని పటిష్ఠంగా విశ్వసించుట, "అల్-ఖద్ర్" అనగా అల్లాహు తఆలా యే తన జ్ఞానము మరియు వివేకము ప్రకారం బ్రహ్మాండము మరియు సృష్టిరాశులన్నింటి యొక్క విధివ్రాత వ్రాశాడు మరియు తయారు చేశాడు అని అర్థము.

విధివ్రాతపై విశ్వాసంలో 3 అంశాలు ఉన్నాయి:

1. ప్రతి వస్తువు (ఒక్క విషయం) యొక్క సంపూర్ణమైన, మరియు అత్యంత వివరమైన (As a whole and in detail), ఆరంభము నుండి అంతము వరకు, తన స్వీయ చర్యలకు (కర్మలకు) సంబంధించి గాని, లేక తన దాసుల చర్యలకు (కర్మలకు) సంబంధించిగాని పరిపూర్ణ జ్ఞానము అల్లహు తఆలాకు ఉంది అని విశ్వసించడం.

2. పైన పేర్కొనబడిన విషయాలను అల్లాహ్ ముందుగానే "లోహె మెహ్ఫూజ్" (భద్రమైన పలక) లో వ్రాసి ఉంచినాడని విశ్వసించడం. ఈ రెండు విషయాలను గురించి దివ్య ఖుర్ఆన్ లో అల్లాహ్ ఈవిధంగా ప్రస్తావించినాడు:

"అలం తా'లం అన్నల్లాహ య'లము మా విస్సమాఇ వల్అర్ది - ఇన్న జాలిక ఫీ కితాబిన్ - ఇన్న జాలిక అలల్లాహి యసీరా."(సూరా అల్-హజ్: 70).

"...భూమ్యాకాశాలకు చెందిన అణువణువును గురించి ఆయనకు తెలుసని నీవెరుగవా? అవన్నీ గ్రంథంలో నమోదయి ఉన్నాయి. ఈ పనులన్నీ అల్లాహ్ కు ఏమాత్రం కష్టసాధ్యం కావు." (సూరా అల్-హజ్ - 70)

3. అల్లాహ్ యొక్క స్వీయ చర్యలకు (కర్మలకు) సంబంధించి గానీ, లేక సృష్టితాల చర్యలకు (కర్మలకు) సంబంధించిగానీ, బ్రహ్మాండములోని ప్రతి చర్య అల్లాహు తఆలా అభీష్టం లేకుండా జరుగదు అని విశ్వసించుట.అల్లాహ్ తన చర్యల విషయమై దివ్య ఖుర్ఆన్ లో ఈ విధంగా అంటున్నాడు:

"...వరబ్బుక యుఖ్లఖు మాయషా'" (సూరా అల్-ఖసస్ - 68)

"..మరియు మీ ప్రభువు తాను కోరిన దానిని సృష్టిస్తాడు." (సూరా అల్-ఖసస్ - 68)

అదే విధంగా సృష్టితాల చర్యలకు సంబంధించి అల్లాహ్ ఖుర్ఆన్లో ఈవిధంగా అంటున్నాడు:

"...వలౌషా అల్లాహు లసల్లతహుం అలైకుం ఫలఖాతలూకుం.." (సూరా అల్-నిసా - 90)

"....అల్లాహ్ గనుక సంకల్పించి ఉంటే, వారికి మీపై ఆధిక్యాన్ని ఇచ్చి ఉండేవాడు. నిశ్చయంగా వారూ మీతో పోరాడి ఉండేవారే." (సూరా అల్-నిసా - 90)

4. ఈ బ్రహ్మాండము (సమస్త విశ్వము) దాని లక్షణాలు దీనికి సంబంధించిన చలనాలు అన్నీ అల్లాహ్ చేత సృష్టించబడినవే అని విశ్వసించుట. ఈ సందర్భంగా అల్లాహ్ దివ్య ఖుర్ఆన్ లో ఈవిధంగా అంటున్నాడు:

".అల్లాహు ఖాలిఖు కుల్ల షైయిన్ వహువ అలాకుల్లి షైయిన్ వకీల్." సూరా అల్-జుమర్ 62

"... (విశ్వంలోని) ప్రతి అణువుకూ అల్లహ్ యే సృష్ఠికర్త. ఆయనే సమస్త సృష్ఠినీ పర్యవేక్షిస్తున్నాడు." (సూరా అల్-జుమర్ 62).

దివ్య ఖుర్ఆన్ లో మరోచోట అల్లాహ్ ఈవిధంగా అంటున్నాడు:

"..... వ ఖలఖ కుల్ల షైయిన్ ఫ ఖద్దరహు తఖ్దీరా." (సూరా అల్-ఫుర్ఖాన్ 2)

"...ఆయన ప్రతి వస్తువునూ (ప్రతి ప్రాణిని) సృష్ఠించి, దానికొక జాతకాన్ని (విధివ్రాతను) నిర్ణయించాడు." (సూరా అల్-ఫుర్ఖాన్ 2).

అదేవిధంగా మరోచోట మహాప్రవక్త ఇబ్రాహీం (అలైహిస్సలాం) తన జాతివారిని ఉద్దేశించి ఈవిధంగా పలికినారని తెలియజేస్తూ దివ్య ఖుర్ఆన్ లో అల్లాహ్ ఇలా తెలుపుతున్నాడు:

"....వల్లాహు ఖలఖకుం, వమా తా'మలూన్." (సూరా అల్-సాఫ్ఫాత్ - 137)

"..నిజానికి మిమ్మల్నీ, మీచే తయారు చేయబడిన వాటినీ కూడా అల్లాహ్ యే సృష్ఠించినాడు" (సూరా అల్-సాఫ్ఫాత్ 137).

**ప్రతి ముస్లిం తప్పనిసరిగా పటిష్ఠంగా విశ్వసించవలసిన విషయాలలో ఒకటైన "ఖద్ర్" (విధివ్రాత) ను గురించి పైన తెలియజేసిన విశ్లేషణను మానవునికి సంబంధించిన స్వేచ్ఛాపరమైన కర్మలలో తనకు నిర్ణయం తీసుకునే శక్తి, అధికారం ఏమాత్రం లేవు అనే భావన సరియైనది కాదు. అల్లాహు తఆలా వైపునుండి మానవుడికీ తన కర్మలకు (చర్యలకు) సంబంధించి పూర్తి నిర్ణయం తీసుకునే అధికారం, శక్తి ప్రసాదించబడినాయి అని షరియత్ మరియు సంభవించే ఘటనలు ధృవీకరిస్తున్నాయి.

1. **<u>షరియత్ నుండి ధృవీకరణ</u>**: దివ్య ఖుర్ఆన్ లో అల్లాహ్ ఈవిధంగా అంటున్నాడు:

"ఫమన్‌షా' అత్తఖజ ఇలా రబ్బిహి మఆబా." (సూరా అల్-అంబియా ౩౯)

"ఇపుడు కోరుకున్నవారు (పుణ్యకార్యాలు చేసి) తమ ప్రభుపైన అల్లాహ్ దగ్గర తమ స్థానాలు పదిలపరచుకోండి."

దివ్య ఖుర్ఆన్ లో మరోచోట అల్లాహ్ అంటున్నాడు:

"....ఫ'తూ హర్సకుం అన్నా షి'తుం....." (సూరా అల్-బఖర 223)

"...మీ యొక్క స్త్రీలు మీ యొక్క సేద్యపు భూములు. మీ పొలాలకు మీరు కోరిన విధంగా పోవడానికి మీకు అధికారం ఉంది..." (సూరా అల్-బఖర 223)

అదే విధంగా దాసులకు ప్రసాదించిన శక్తిసామర్థ్యాల గురించి దివ్య ఖుర్ఆన్‌లో అల్లాహ్ ఈవిధంగా అంటున్నాడు:

"ఫత్తఖుల్లాహ మస్తత'తుం వస్మఊ వ అతీఊ..." (సూరా అల్-తగాబూన్ 16)

"మీకు సాధ్యమైనంతవరకు (మీ శక్తి కొద్దీ) అల్లాహ్‌కు భయపడుతూ ఉండండి; వినండి, విధేయత చూపండి. " (సూరా అల్-తగాబూన్ 16)

మరోచోట అల్లాహ్ ఈవిధంగా అంటున్నాడు:

"లా యుకల్లిఫుల్లాహు నఫ్సన్ ఇల్లా వుస్అహా లహా మాకసబత్ వ అలైహా మక్తసబత్.... " (సూరా అల్-బఖర 286)

"ఏ ప్రాణిపైనా అల్లాహ్ దాని శక్తిసామర్థ్యాలకు మించిన బరువు బాధ్యతలను మోపడు. తాను సంపాదించిన పుణ్యానికి సత్ఫలితాన్నీ, తాను కూడబెట్టిన పాపానికి దుష్ఫలితాన్నీ ప్రతివ్యక్తీ అనుభవిస్తాడు." (సూరా అల్-బఖర 286)

## 2.సంభవించే ఘటనల ఆధారంగా నిరూపణ:

ప్రతి మనిషికీ తనలో సంకల్పము, అభీష్టము మరియు శక్తిసామర్థ్యాలు ఉన్నాయని తెలుసు. వీటి ఆధారంగానే తానుకోరిన దానిని చేస్తాడు, తాను వద్దనుకున్న దానిని చేయకుండా వదిలేస్తాడు. తన ప్రమేయంతో జరిగే సంఘటనలను (ఉదా: నడవడం), తన ప్రమేయం లేకుండా జరిగే సంఘటనలలో (ఉదా: ఒళ్ళు జలదరించడం) తేడా గమనిస్తాడు.

**కానీ మానవుడికి ప్రసాదించబడిన అభీష్టము మరియు శక్తిసామర్థ్యాలు అల్లాహ్ యొక్క అభీష్టం ప్రకారమే జరుగుతుంది. దివ్య ఖుర్ఆన్‌లో అల్లాహ్ ఈవిధంగా అంటున్నాడు:

"లిమన్‌షాఅ మిన్‌కుం, అఁయ్యన్‌తఖీం (28) వమా తషాఊన ఇల్లా అఁయ్యషాఅల్లాహు రబ్బుల్ఆలమీన్ (29)" (సూరా అల్-తక్వీర్ 28,29)

"(ఇది సకల లోకాల వారి కొరకు ఒక హితోపదేశం) మీలో ఋజుమార్గాన నడవదలచిన ప్రతివ్యక్తి కొరకు - సకలలోకాల ప్రభువైన అల్లాహ్ తలంచనంత వరకు, మీరు తలంచినంత మాత్రాన ఏమీకాదు." (సూరా అల్-తక్వీర్ 28,29).

** ఈ సమస్థ విశ్వము (బ్రహ్మాండము) అల్లాహు తఆలా యొక్క సామ్రాజ్యమే. ఆయనకు తెలియకుండా ఆయన అభీష్టం లేకుండా ఏమీకూడా సంభవించదు.

** పైన విశ్లేషించిన "విధివ్రాత" వలన దేనినైతే ప్రతి ముస్లిం పటిష్ఠంగా విశ్వసించాలో - మానవుడు తనయొక్క విద్యుక్త ధర్మాలను విడనాడి - వినాశకర మరియు పాపకార్యాలు

చేస్తూ పోవడానికి (చేయడానికి)_ఎలాంటి ఋజువు దొరకదు. ఒకవేళ మానవుడు తన బాధ్యతలను విడనాడి, పాపకార్యాలు చేయడనికి "విధివ్రాత" ను కారణంగా (ఋజువుగా) చూపించదలిస్తే - అతని వాదన అనేక విధాలుగా సత్యవ్యతిరేకమైనదని (బాతిల్) (మర్దూద్) అని అనేక విధాలుగా నిరూపించవచ్చు.

1. దివ్య ఖుర్ అన్ లో అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

"సయఖూలు అల్లజీన అష్రకూ లౌ షాఅల్లాహు మా అష్రక్ నా, వలా ఆబాఉనా, వలా హర్రమ్నా మిన్ షైయిన్, కజాలిక కజ్జబ - అల్లజీన మిన్ ఖబ్లిహిం హత్తా జాఖూ బ'సనా - ఖుల్ హల్ ఇందకుమ్మిన్ ఇల్మిన్ ఫతుఖ్ రిజూహు లనా, ఇన్ తత్తబిఊన ఇల్లజ్జన్న వ ఇన్ అంతుం ఇల్లా తఖ్రుసూన్." (సూరా అల్-అన్ ఆం 148).

"బహుదైవారాధకులు "అల్లాహ్ తలచివుంటే మేముగాని, మా తాతముత్తాతలుగాని బహుదైవారధన చేసేవారము కాము; ఏ వస్తువునీ నిషేధించుకునే వారమూ కాము" అని అంటారు. వారికి పూర్వం కూడా బహుదైవారాధకులు ఇలాంటి మాటలే పలికి సత్యాన్ని నిరాకరించారు. చివరికి మాశిక్ష చవిచూశారు. వారిని అడుగు: "దీనికి మీదగ్గర ఏదైనా సాక్ష్యం ఉందా? ఉంటే మాకు చూపండి. ఇవన్నీ కేవలం మీ అనుమానాలు, అభూతకల్పనలే. మీరు ఊహాగానాలు మాత్రమే చేస్తారు." (సూరా అల్-అన్ ఆం148).

*ఇక్కడ గమనించవలసిన విషయం ఏమిటంటే - ఒకవేళ "ఖదర్" (తఖ్ దీర్ "విధివ్రాత") నిజంగానే వారి మాటలకు సమర్ధనీయమైతే అల్లాహు తఆలా భయానకమైన తన శిక్షను వారికి రుచి చూపించి ఉండేవాడు కాదు.

2. మరో చోట దివ్య ఖుర్ ఆన్ లో అల్లాహ్ ఈవిధంగా అంటున్నాడు:

"రుసులమ్ముబష్షిరీన వ మున్ జిరీన లిఅల్లాయకూన లిన్నాసి అలల్లాహి హుజ్జతుం బ'దర్రుసుల్; వకానల్లాహు అజీజన్ హకీమా." (సూరా అల్-నిసా 165)

"ఈ సందేశహరులందరూ శుభవార్త తెలిపేవారుగా, హెచ్చరిక చేసేవారుగా పంపబడ్డారు. ఇలా దైవప్రవక్తలు వచ్చిన తర్వార, ప్రజలకు ఇక అల్లాహ్ దగ్గర సాకులు చెప్పడానికి ఆస్కారం ఉండదు. అల్లాహ్ అసాధారణ శక్తిసంపన్నుడు, అత్యంత వివేకవంతుడు." (సూరా అల్-నిసా 165)

** ఒకవేళ "ఖదర్" ("తఖ్ దీర్" - "విధివ్రాత") అనేది దానిని వ్యతిరేకించే వారినుంచి సమర్ధనీయ వాదనే అయితే సందేశహరులు పంపబడిన తరువార వారి వాదన చెల్లకుండ పోతుంది. ఎ&దుకనగా వారు వ్యతిరేకించడమనేది సందేశహరులు పంపబడిన తరువాతే జరుగుతుంది కాబట్టి, అల్లాహు తఆలా యొక్క (నిర్ణయించిన) విధివ్రాత వలననే అది సంభవిస్తుంది.

## విధివ్రాతపై విశ్వాసం వలన చాలా గొప్ప ప్రయోజనాలున్నాయి-వాటిలో ఇవి కొన్ని:

* కార్యసాధనకు సాధనాలను ఉపయోగించడంలో - ఉపయోగించే సాధనాలపై కాకుండా - పూర్తిగా అల్లాహ్ పై మాత్రమే విశ్వాసము, భరోసా ఉండవలెను. ఎందుకంటే, జరిగే ప్రతిపని కూడా అల్లాహ్ నిర్ణయించిన విధంగానే జరుగుతుంది కనుక.

* మనిషి తాను తలపెట్టిన కార్యంగానీ సాధించినట్లైతే - అందుకు గర్వపడడంగానీ, పొంగిపోవడంగానీ చేయరాదు. ఎందుకంటే అతను తలపెట్టిన కార్యం సజావుగా జరిగిపోవడం అనేది అల్లాహ్ తరఫునుండి ఒక వరం అని అటువంటి వరంద్వారా అల్లాహ్ అతని కార్యం శుభప్రదంగా అయ్యేలా నిర్ణయించినాడని, అలా అవడం అతని విధివ్రాతగా చేసాడని గమనించాలి. అలాకాక అతనుగానీ గర్వానికీ, స్వోత్కర్షకు (తననుతాను పొగుడుకోవడానికీ) తలబడితే - అందులోపడి అల్లాహ్ యొక్క కరుణ, కృప, వరాలను మరిచిపోయిన వాడవుతాడు.

* అల్లాహ్ వైపునుండి - అల్లాహ్ ఇష్టానుసారం - ఏమి జారీ అయినా - విశ్వాసికి దానిపై సంపూర్ణమైన ప్రశాంతత, మానసిక శాంతి, తృప్తి కలగాలి. ఒకవేళ అతనికి ప్రియమైన వస్తువు దూరమైపోయినా, అతనికి ఇష్టంలేని, లేదా కష్టంకలిగించే పని ఏదైనా జరిగిపోయినా - అందుకు అతను ఎటువంటి ఆక్రోషానికిగానీ, వ్యధకుగాని, గురికాకూడదు. ఎందుకంటే - అది అల్లాహ్ యొక్క నిర్ణయము. భూమ్యాకాశాల సామ్రాజ్యాలు అల్లాహ్ వే. ఆయన తలచినది ఉనికిలోనికి తప్పకుండా వస్తుంది. ఈ విషయమై దివ్య ఖుర్ఆన్ లో అల్లాహ్ ఈవిధంగా అంటున్నాడు:

مَا أَصَابَ مِنْ مُصِيبَةٍ فِي الأَرْضِ وَلَا فِي أَنْفُسِكُمْ إِلَّا فِي كِتَابٍ مِنْ قَبْلِ أَنْ نَبْرَأَهَا إِنَّ ذَلِكَ عَلَى اللهِ يَسِيرٌ (٢٢) لِكَيْ لَا تَأْسَوْا عَلَى مَا فَاتَكُمْ وَلَا تَفْرَحُوا بِمَا آتَاكُمْ وَاللهُ لَا يُحِبُّ كُلَّ مُخْتَالٍ فَخُورٍ (٢٣ (الحديد .]

"భూమిపై గానీ లేదా స్వయంగా మీ ఆత్మలపై గానీ అవతరించే ఏ ఆపద అయినాసరే, దానిని మేము ఉనికిలోకి తీసుకువచ్చే ముందు ఒక గ్రంథం (అంటే భాగ్య గ్రంథం) లో వ్రాసిపెట్టకుండా ఉండలేదు. అలా చేయడం అల్లాహ్ కు చాలా సులభం. (ఇదంతా ఎందుకంటే) మీకు ఎలంటి నష్టం జరిగినా, దానికి మీరు బాధపడకుండా ఉండాలని. అల్లాహ్ మీకు ఏదైనా ప్రసాదిస్తే దానికి మీరు మురిసిపోకుండా ఉండాలని. తమనుతాము గొప్పవారని భావించి అహంభావం ప్రదర్శించేవరిని అల్లాహ్ ప్రేమించడు." (సూరా హదీద్ - 22,23)

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ప్రవచిస్తున్నారు.
"విశ్వాసి పరిస్థితి కడు ఆసక్తికరమైనది. అతని ప్రతిపని అతనికి శుభాన్నే కలుగజేస్తుంది. ఒక విశ్వసికి తప్ప మరెవరికీ ఇది లభించదు. ఒకవేళ అతనికి (విశ్వాసికి) సుఖసంతోషాలు లభ్యమైతే అతను అల్లాహ్ కు కృతజతలు అర్పించుకుంటాడు. ఇది అతనికి శుభాన్ని, పుణ్యఫలాన్ని చేకూర్చే విషయం. ఒక వేళ అతనికి కష్టాలు అదురైతే అతను సహనం వహిస్తాడు. ఇది కూడా అతనికి శుభాన్ని, పుణ్యఫలాన్ని చేకూర్చే విషయమే."

విధివ్రాత విషయంలో రెండు వర్గాలు అపమార్గం పట్టిపోయాయి – సన్మార్గం నుండి వైదొలిగారు:

## 1. మొదటి వర్గం "జబరియ్యా"

ఈ వర్గం వారి వాదన ఏమిటంటే, "మనిషి పూర్తిగా నిస్సహాయుడు. అతను చేసే ఏ పనిలోనూ అతని సంకల్పం, అతని శక్తి సామర్థ్యాల ప్రమేయం ఏమీలేదు." అని.

## 2. రెండవ వర్గం "ఖదరియ్యా":

ఈ వర్గం వారి వాదనేమిటంటే, "మనిషి పూర్తిగా స్వతంత్రుడు. అతను తన సంకల్పం, శక్తిసామర్థ్యాలకు లోబడి, ఏమైనా చేయగలడు. ఇందులో అల్లాహు తఆలా యొక్క ప్రమేయంగాని, ఆయన ఇష్టాయిష్టాలు గానీ లేవు." అని.

## షరియత్ మరియు జరిగే సంఘటనల ఆధారంగా మొదటివర్గం వారి వాదన ఖండన:

## షరియత్ ప్రకారం ఖండన:

మానవుడికి అల్లాహ్ సంకల్పాన్ని, ఇష్టాయిష్టాలను ప్రసాదించాడు – అనడానికి ఋజువులున్నాయి. దివ్య ఖుర్'ఆన్ లో అల్లాహ్ ఇలా అంటున్నాడు:

﴿ مِنْكُمْ مَنْ يُرِيدُ الدُّنْيَا وَمِنْكُمْ مَنْ يُرِيدُ الآَخِرَةَ (١٥٢)﴾ .[آل عمران]

"మీలో కొందరు ఇహలోకాన్ని కోరారు, మరికొందరు పరలోకాన్ని కోరారు." (సూరా ఆలి ఇమ్రాన్ – 152)

## జరిగే సంఘటనల ఆధారంగా ఖండన:

ప్రతి మనిషీ తన అధీనంలో ఉన్న పనులు చేయడానికి అతను సంకల్పిస్తాడు. శక్తిసామర్థ్యాలను వినియోగిస్తాడు. ఉదా: తినడం, త్రాగడం, వ్యాపార లావాదేవీలు మొదలైనవి.

అతనికి సంబంధించి అతని సంకల్పము, శక్తిసామర్థ్యాలతో నిమిత్తం లేకుండా ప్రస్ఫుటమయ్యే అనేకరకాల సంఘటనలకు, పైన వివరించిన వినడం, త్రాగడం, వ్యాపార లావాదేవీలు వంటి సంఘటనలకు మధ్య ఉన్న భేదం అతనికి చాలా బాగా తెలుసు.

ఉదాహరణకు: జ్వరం రావడం, జ్వరంగా ఉన్న స్థితిలో శరీరం బాగా కంపించడం, ఇంటి పైకప్పు మీదికి ఎక్కినపుడు క్రిందపడటం జరిగితే, ఇటువంటి సంఘటనలు జరగడం వెనుక అతని సంకల్పంగానీ, శక్తి సామర్థ్యాల ప్రమేయంగానీ ఏమీ ఉండదు. మొదటి ఉదాహరణలో అతను స్వతంత్రుడు, రెండవ ఉదాహరణలో అతను నిస్సహాయుడు.

## షరియత్ మరియు మేధస్సు ఆధారంగా రెండవ వర్గం వారి వాదన ఖండన:

నిస్సందేహంగా సమస్త విశ్వం యొక్క సృష్టికర్త అల్లాహ్ యే. ఇందులోని ప్రతి ప్రాణీ, ప్రతి వస్తువూ, ప్రతి విషయమూ అల్లాహ్ ఇష్టానికి అనుగుణంగానే ఉనికిలోకి వస్తుంది. ఈ విషయాన్ని చాలా స్పష్టంగా అల్లాహ్ దివ్య ఖుర్'ఆన్ లో పేర్కొన్నాడు. సూరా అల-బఖర – 253 లో అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

وَلَوْ شَاءَ اللهُ مَا اقْتَتَلَ الَّذِينَ مِنْ بَعْدِهِمْ مِنْ بَعْدِ مَا جَاءَتْهُمُ الْبَيِّنَاتُ وَلَكِنِ اخْتَلَفُوا فَمِنْهُمْ مَنْ آَمَنَ وَمِنْهُمْ مَنْ كَفَرَ
وَلَوْ شَاءَ اللهُ مَا اقْتَتَلُوا وَلَكِنَّ اللهَ يَفْعَلُ مَا يُرِيدُ (٢٥٣)]. البقرة

"...... అల్లాహ్ సంకల్పించి ఉన్నట్లైతే ప్రవక్తల తరువాత స్పష్టమైన గుర్తులు చూసిన ప్రజలు పరస్పరం కలహించుకునే వారు కాదు. కానీ ప్రజలను విభేదాలకు లోను కాకుండా బలవంతంగా ఆపటం అల్లాహ్ ఉద్దేశ్యం కాదు. అందుకని వారు పరస్పరం విభేదాలకు లోనయ్యారు. కొందరు విశ్వసించారు. మరికొందరు అవిశ్వాసమార్గాన్ని అవలంబించారు. కానీ అల్లాహ్ కోరితే వారు పరస్పరం కలహించుకునేవారే కాదు. కానీ అల్లహ్ తాను కోరంది చేస్తాడు." (సూరా అల-బఖర – 253)

దివ్య ఖుర్'ఆన్ లో మరో చోట అల్లాహ్ ఈ విధంగా అంటున్నాడు:

وَلَوْ شِئْنَا لَآَتَيْنَا كُلَّ نَفْسٍ هُدَاهَا وَلَكِنْ حَقَّ الْقَوْلُ مِنِّي لَأَمْلَأَنَّ جَهَنَّمَ مِنَ الْجِنَّةِ وَالنَّاسِ أَجْمَعِينَ (١٣) السجدة .

"మేము తలచుకుంటే ప్రతి మనిషికీ సన్మార్గావలంబన బుద్ధి ప్రసాదించేవాళ్ళం. కానీ నేను నరకాన్ని మానవులతో జిన్నులతో నింపేస్తానని అన్నాను." (సూరా అల-సజ్దా 13)

<u>**మేధస్సు ఆధారంగా ఖండన:**</u>

ఈ సృష్టి (బ్రహ్మాండం) సమస్తమూ అల్లాహ్ యొక్క సామ్రాజ్యము మరియు దీనికంతటికీ అల్లాహ్ యే ప్రభువు. ఈ బ్రహ్మాండంలోని ప్రతి దానినీ పాలించేదీ అల్లహ్ యే అయినపుడు, మానవుడుకూడా అల్లాహ్ యొక్క సంమ్రాజ్యంలో ఒక పాలితుడే కదా. మరి తన ప్రభువు ఆజ, అనుమతి లేకుండా పాలితుడు, తన ప్రభువు ఇష్టానికి వ్యతిరేకంగా ఏ పని కూడా చేయలేడు.

@@@@@@@@@@@@@